జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 20 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 104 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:53 AM , సూర్యాస్తమయం : 06:49 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జస్టిస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు..

**నిజమేనని తేల్చిన ముగ్గురు సభ్యుల ప్యానెల్**

న్యూఢిల్లీ,జూన్19(ప్రజాజ్యోతి): జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట నిజమేనని తేలింది. ఇల్లు కాలిన సమయంలో డబ్బుల కట్టలను గుర్తించారు. ఈ క్రమంలో ఇది వాస్తవమే అని ముగ్గురు

మిగతా 12లో..

## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

వాషింగ్టన్,జూన్19(ప్రజాజ్యోతి): భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై

మిగతా 2లో..

# అనుమతులు ఇవ్వొద్దు

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

**పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు**

**కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్**



న్యూఢిల్లీ,జూన్19(ప్రజాజ్యోతి): బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం

మిగతా 2 లో..

# మెట్రో రెండోదశకు అనుమతించండి

- హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం
- 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వినతి
- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు



న్యూఢిల్లీ,జూన్19(ప్రజాజ్యోతి): మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్–2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్–2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన

మిగతా 2 లో..

## పార్టీ అగ్రనేతలతో అభిప్రాయ భేదాలు నిజమే

- పార్టీ వేదికపైనే వాటి గురించి మాట్లాడుతా
- విదేశీ పర్యటనపైనే ప్రధాని మోడీతో చర్చించాం
- లాడెన్ విషయం మరచి పాక్‌తో అంటకాగుతున్న అమెరికా
- మీడియాతో కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సంభాషణ



తిరువనంతపురం,జూన్19(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశి థరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోదీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు. పార్టీతో తనకు కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయని అంగీకరించారు. అయితే,

మిగతా 2 లో..

## 25 వరకు దోస్త్ ప్రవేశాల పొడిగింపు



హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): 25 వరకు దోస్త్ ప్రవేశాల పొడిగింపు చేపట్టారు. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్–తెలంగాణ(దోస్త్) ద్వారా డిగ్రీ ప్రవేశాలను మూడు విడతలుగా చేపట్టనున్నారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్లకు గడువును ఈనెల 25 వరకు పొడిగించినట్టు ఉన్నత విద్యామండలి తెలిపింది. ఈనెల 25 వరకు రిజిస్ట్రేషన్లు, ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులు, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ అభ్యర్థన మేరకు గడువు పొడిగించినట్టు ఉన్నత విద్యామండలి తెలిపింది.

# వేగంగా రైతుభరోసా నిధుల బదిలీ

- రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
- 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు
- నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి
- రైతులకు మంత్రి తుమ్మల సూచన



హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది. కేవలం తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ఆర్థిక శాఖ ఏ రోజుకారోజు నిధులను విడుదల చేస్తుంది. వ్యవసాయ శాఖ అందించిన జాబితాల ప్రకారం రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తోంది. అయితే, 16వ తేదీన రైతు నేస్తం వేదికగా స్వయంగా

మిగతా 2 లో..

## ఆపరేషన్ కగార్ నిలిపివేయండి

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి డిమాండ్**

వరంగల్,జూన్19(ప్రజాజ్యోతి): ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అమాయకులను చంపుతోందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆరోపించారు. ఆపరేషన్ కగార్‌ని వెంటనే నిలిపివేయాలని కోరారు. ఓ బీసీ ఉద్యమకారుడిని ఎన్‌కౌంటర్ చేయడం బాధాకరమని అన్నారు. ఆపరేషన్ కగార్‌ని నిలిపివేయాలని ఆందోళనలు చేస్తామంటే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. గురువారం వరంగల్ జిల్లాలోని పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మిగతా 12 లో..

## మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

**ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్ ఖరారు**

**21న విశాఖలో అంతర్జాతీయ యోగాకు హాజరు**

న్యూఢిల్లీ,జూన్19(ప్రజాజ్యోతి): భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల20, 21వ తేదీల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల్లో పర్యటించనున్నట్లు అధికారికంగా ప్రధాని కార్యాలయం ప్రకటించింది. బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం,

మిగతా 12 లో..

## ముంబైని ముంచెత్తిన భారీ వర్షం

ముంబయి,జూన్19(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర రాజధాని ముంబయిలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లన్నీ జలమయంగా మారాయి. రోడ్లపై నీరు చేరడంతో వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. భారీ వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఎవరు బయటకు రావడంలేదు. వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. బుధవారం సాయంత్రం నుండి ఇప్పటివరకు

## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా?

- సీఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా
- కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది
- ప్రాజెక్టులు కట్టడం వేరు.. అవినీతి చోటు చేసుకోవడం వేరు
- అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్య



హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తునామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లో ఆమోదం లేకుండా ఏమి జరగదు.. ఆయన మంత్రి వర్గంలో ఉన్నవారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, ఈ విషయం వారిని అడగవచ్చని సూచించారు. కేసీఆర్ మొదలు పెట్టిన ప్రాజెక్ట్ అని నేను చెప్పాను, అది ఎప్పుడు

మిగతా 12 లో..

# బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా?

## దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా!

## బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా!

## సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు

మిగతా 12 లో..

# సంపాదకీయం

## బనకచర్లపై బిఆర్ఎస్ రాజకీయ చిచ్చు !

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్ళీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయలసీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృధాగా పోయింది. కేవలం కమీషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యయహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృధాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది.

# పార్టీ అగ్రనేతలతో అభిప్రాయ భేదాలు నిజమే

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరైనా తనను సంప్రదించినప్పుడు ఈ విభేదాలను ప్రైవేట్‌గా చర్చిస్తానని థరూర్ అన్నారు. 'నేను గత 16 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నాను. పార్టీతో కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయి.. నేను వాటిని పార్టీ లోపల చర్చిస్తాను. ఈ రోజు దాని గురించి మాట్లాడాలనుకోవడం లేదు.

నేను కలుసుకుని మాట్లాడాలి, సమయం రావాలి, అప్పుడు దాని గురించి చర్చిస్తాను.' అని ఎంపీ థరూర్ తిరువనంతపురం లో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇలా ఉండగా, ఈ నెల ప్రారంభంలో భారత ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ ఔట్ రీచ్ కార్యక్రమంలో శశిథరూర్ చురుగ్గా పాల్గొన్న సంగతి తెలిసిందే. అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తూ విదేశాలలో పహల్గాం దాడి, తర్వాత ఆపరేషన్ సింధూర్ తదితర పరిణామాల్ని.. ఉగ్రవాదంపై భారత స్టాండ్‌ను ప్రపంచానికి చాటి చెప్పారు శశిథరూర్. పలు దేశాల్లో పర్యటించి భారతదేశం మీద పాకిస్థాన్ చేస్తున్న పన్నాగాల్ని, కుట్రల్ని, భారత్ పడుతున్న ఇబ్బందుల్ని ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం చేశారు. కాగా, జూన్ 10న, శశి థరూర్ ప్రధాని మోదీతో తన సమావేశాన్ని 'మంచి, ఉల్లాసమైన అనధికారిక' భేటీగా అభివర్ణించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి మోదీ న్యూఢిల్లీలోని తన నివాసం 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఆపరేషన్ సింధూర్ ఔట్ రీచ్ అఖిలపక్ష ప్రతినిధుల సభ్యులను కలిసిన అనంతరం శశి ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఇలా మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి శశిథరూర్ ఏకపక్షంగా మద్దతునిస్తూ అనేక ఎ÷-లాట్ ఫాంలలో మోదీ సర్కారుకి పూర్తి అనుకూలంగా మాట్లాడటం కాంగ్రెస్ నేతలకు మింగుడు పడడంలేదు. కొంతమంది కాంగ్రెస్ నాయకులైతే, శశిథరూర్‌ను భారతీయ జనతా పార్టీకి అధికార 'సూపర్ ప్రతినిధి' అని కూడా ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో విభేదాలు ఉన్నాయా అని విలేకరులు తాజాగా శశిథరూర్‌ని ప్రశ్నించారు. ఇక్కడ అసెంబ్లీ ఉప ఎన్నికలో ఓటింగ్ కొనసాగుతున్నందున ఇప్పుడు దాని గురించి మాట్లాడటం ఇష్టం లేదని థరూర్ మీడియాతో అన్నారు. 'పోలింగ్ కొనసాగుతున్నందున ఆ సమస్యల గురించి మాట్లాడటానికి ఇది సమయం కాదు, అక్కడ నా స్నేహితుడు గెలవాలని కోరుకుంటున్నాను.' అని శశిథరూర్ స్పష్టం చేశారు. అంతేకాదు, 'ప్రధానితో తాజా చర్చ.. ఎంపీల ప్రతినిధి బృందానికి సంబంధించిన విషయాలపై మాత్రమే జరిగిందని.. దేశానికి ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, దేశంతో నిలబడటం మా బాధ్యత. దేశానికి నా సేవ అవసరమైనప్పుడు, నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కూడా అని థరూర్ తేల్చి చెప్పేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించడంలో పాక్ పాత్రను అమెరికా మరచిపోకూడదన్నారు. 'వరల్డ్ ట్రేడ్ సెంటర్ దాడిలో ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్ ఎపిసోడ్‌ను పాక్ బృందాన్ని కలిసిన కొంతమంది చట్టసభ సభ్యులు మరచిపోయినప్పటికీ అమెరికా ప్రజలు మాత్రం అంత తొందరగా మరచిపోలేరు. ఇటువంటి వ్యక్తి దొరికేవరకు.. ఓ ఆర్మీ క్యాంపు దగ్గర పాక్ దాచిపెట్టిన విషయాన్ని అమెరికన్లు అంత తొందరగా మరచిపోరు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు శిక్షణాపరంగా, ఆర్థికంగా మద్దతు ఇవ్వకూడదనే విషయాన్ని పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా హెచ్చరించి ఉంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# అనుమతులు ఇవ్వొద్దు

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు.

అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.



# మెట్రో రెండోదశకు అనుమతించండి

మొదటిపేజీ తరువాయి..

సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి-అర్బన్, గ్రామీణ మండలాలతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ ÷-లబెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

# వేగంగా రైతుభరోసా నిధుల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

సీఎం రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. నాలుగు రోజుల్లోనే రికార్డు వేగంతో 6,405 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. గురువారం సాయంత్రం నాటి వరకు రాష్ట్రంలో ఐదు ఎకరాల్లోపూ భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమయ్యాయి. ఇక, ఇప్పటి వరకు మొత్తం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమైనట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. మొత్తం ఒక కోటి ఆరు లక్షల (1.06 కోట్లు) ఎకరాల భూములకు పెట్టుబడి సాయం అందింది. ఒక ఎకరంలోపు 24.22 లక్షల మంది రైతులు, రెండెకరాల లోపు 17.02 లక్షల మంది, మూడు ఎకరాల లోపు 10.45 లక్షల మంది, 4 ఎకరాల లోపు 6.33 లక్షల మంది, 5 ఎకరాల లోపు 4.43 లక్షల మంది ఇప్పటి వరకు రైతు భరోసా పథకం ద్వారా లబి&ధ పొందారు. వానాకాలం పంటలకు సరైన అదునులో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం తమ ఖాతాల్లో జమ కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులను వేగంగా చెల్లింపులు చేస్తున్న తీరు కొత్త రికార్డు నెలకొల్పింది. రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన విషయం విధితమే. జూన్ 5వ తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు..

# సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందేనంటున్న ఏసీబీ

**కుదరదంటున్న మాజీమంత్రి కేటీఆర్**

**సెల్‌ఫోన్ వ్యవహారంపై పట్టుదలగా ఏసీబీ**

హైదరాబాద్,జూన్19(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ కార్ రేస్ కేసు ఇప్పుడు సెల్ ఫోన్ చుట్టూనే తిరుగుతుంది.. కేటీఆర్ సెల్‌ఫోనే ఏసీబీ అధికారులకు కీలకంగా మారింది.. సెల్‌ఫోను ఇచ్చేది లేదని కేటీఆర్ ఏసీబీకి కరాకండిగా తేల్చి చెప్పారు.. గతంలో వాడిన సెల్ ఫోను ఇప్పుడు తన దగ్గర లేదని, ఇప్పుడు కొత్త ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. ఇందుకు సంబంధించి లిఖిత పూర్వకంగా ఏసీబీ అధికారులకు కేటీఆర్ సమాధానం పంపాడు.. అయితే ఫోన్ ఇవ్వకపోతే తదుపరి చర్యలకు తాము సిద్ధమని ఏసీబీ అధికారులు అంటున్నారు.. ఎలాంటి చర్యలు తీసుకుంటారనీ ఏసీబీ మాత్రం చెప్పడం లేదు. మరోవైపు వ్యక్తిగత గోప్యత భంగం కలిగించే విధంగా ఫోన్ అడగడం చట్ట వ్యతిరేకమని కేటీఆర్ వాదిస్తున్నాడు.. సెల్ ఫోనుకు సంబంధించిన వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని, దాని ప్రకారం ఎవరు కూడా వ్యక్తిగత సమాచారం సెల్‌ఫోన్ లాంటివి అడగవద్దని అంటున్నారు.. అంతే కాదు.. అసలు తన సెల్ ఫోన్ ఏసీబీ వాళ్లకు ఎందుకు అవసరం ఉందో అనే విషయాన్ని చెప్పడం లేదని అంటున్నారు.. దానికి



తోడు తన సెల్ ఫోన్‌తో వాళ్లకు ఏమీ పని అని ప్రశ్నిస్తున్నారు.. ఏది ఏమైనా తాను మాత్రం సెల్ఫోన్ ఇచ్చేది లేదని అంటూనే, మరొకవైపు ఈ ఏడాది నుంచి తాను కొత్త సెల్ ఫోన్ వాడుతున్నట్లు తెలిపారు.. 2021-2023 మధ్యకాలంలో కేటీఆర్ వాడిన సెల్ఫోన్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు.. అయితే ఆ కాలంలో వాడిన సెల్ ఫోన్ తన దగ్గర లేదని ఇప్పుడు కొత్త సెల్ ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. సెల్ ఫోన్ ఇవ్వడానికి అసలు కేటీఆర్ ఎందుకు వెనుక ముందు ఆడుతున్నాడో అర్థం కావడం లేదని ఏసీబీ అధికారులు చెప్తున్నారు.. సెల్ఫోన్ ఇస్తే తమకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామని వాళ్లు వాదిస్తున్నారు..ఫార్ములా ఈ కార్ రేస్ సంబంధించిన వ్యవహారాలు అన్నీ కూడా విచారించాలంటే సెల్ ఫోను ఒక సాక్ష్యంగా తమకు ఉపయోగపడుతుందని తప్పనిసరిగా కేటీఆర్ దానిని తెచ్చి ఇవ్వాల్సిందేనని ఎసిబి అధికారులు వాదిస్తున్నారు.. ఈ సెల్ ఫోన్ ద్వారానే ఫార్ములా ఈ కార్ రేస్ అధికారులతో సంప్రదింపులు జరిపారని, అంతే కాకుండా డబ్బులు మొత్తం కూడా ట్రాన్స్ఫర్ వ్యవహారం సంబంధించిందానే జరిగిందని, హెచ్ఎండిఏ అధికారులు కూడా ఈ సెల్ఫోన్ ద్వారానే ఆదేశాలు ఇచ్చారని, కాబట్టి ఈ సెల్ ఫోన్లో కొంత సమాచారం దొరుకుతుందని కావున సెల్ఫోన్ మాకు ఇవ్వాలని ఏసిబి పట్టు పడుతుంది.. కేటీఆర్ ఇచ్చిన సమాధానంతో ఏసీబీ ఏం చేయాలో ఇప్పుడు లీగల్టీవ్తో సమావేశమైంది ..లీగల్ టీం ఇచ్చే సూచన సలహాలతోటి ఏసీబీ ముందుకు వెళుతుంది.. అంతేకాదు ఎవిడెన్స్ అడిగితే ఇవ్వకపోతే దానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది .. మరోవైపు ఈ కేసులో ఏసీబీకి పూర్తిస్థాయిలో సహకరించాలని విచారణ ఎదుర్కోవాలని ఇప్పటికే హైకోర్టు చెప్పింది.. చారణ సమయంలో ఏసీబీ అధికారులు అడిగిన ప్రతి దానికి సమాధానం చెప్పవలసి ఉంటుంది.. అంతేకాదు వాళ్లు అడిగిన సాక్ష్యాలను కూడా అందజేయవలసి ఉంటుంది.. కానీ ఇప్పుడు కేటీఆర్ ను అడిగిన సెల్ఫోన్లు లేవని చెప్పడంతో తదుపరిగా ఏసీబీ ఏం చేస్తుందనేది అందరూ ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. రెండు సార్లు ఏసీబీ అధికారులు కేటీఆర్ ను విచారించారు.. అయితే ఈ సమయంలో తమకు సహకరించలేదని ఏసీబీ అధికారులు కోర్టుని ఆశ్రయించే అవకాశం ఉంది..

# భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

మొదటిపేజీ తరువాయి..

స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.

# జస్టిస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు..

మొదటిపేజీ తరువాయి..

న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధ్రువీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీంకోర్టుకు అందించింది. ఇందులో 30 తుగ్లక్ క్రెసెంట్ రోడ్డులోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. దీనికి ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అక్కడ అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడినుంచి తొలగించడమే దీనికి బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకొని సీజేఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడింది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజులపాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేటు కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

# ముంబైని ముంచెత్తిన భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

**200 మి.మీ. వర్షపాతం నమోదైందని వెల్లడించింది. ముంబయి, పరిసర ప్రాంతాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమయితే తప్ప బయటకు రావద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతుండడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రజలు అధికారిక సూచనలను పాటించడంతో పాటు అపోహలకు లోనుకావొద్దని హెచ్చరికలు జారీ చేశారు.**



# మంత్రుల మోసపూరిత మాటలు ఇంకెన్నాళ్లు?

- పూటకో మాట మంత్రుల నోట
- రైతుబరోసా అయిదు ఎకరాల వరకు పూర్తయిందన్న మంత్రి ప్రకటన అవాస్తవం
- అసలు భరోసా డబ్బులు ఎవరి జేబుల్లో వెళ్తున్నాయి?
- 4 ఎకరాలకే జమ కానీ నిధులు
- 5 ఎకరాలకు అంటే ఎలా?
- బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్



**బోథ్, జూన్ 19 (ప్రజా జ్యోతి) :** 2023 లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి మోసాలే చేస్తుందని గురువారం బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్ అన్నారు. గత 3 దఫాలుగా రైతుబరోసా నిధులు రైతులకు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసిందని మంత్రులు అబద్ధపు ప్రకటనలు చేస్తూ అమాయకమైన రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఈ వర్షాకాల రైతుబరోసాను ప్రభుత్వం ప్రారంభించిందని ప్రారంభించిన ప్రతీ రోజు నుంచి ఎకరం రైతులకు సైతం సరిగా డబ్బులు జమ అవకపోయిన ఈరోజటితో మొత్తం 5 ఎకరాల వరకు ఉన్న రైతులకు పూర్తిగా రైతుబరోసా నిధులు జమ చేశామని మంత్రి ప్రకటన చేయడం సమంజసం కాదని మండిపడ్డారు. అన్నం పెట్టే రైతులను మోసం చేస్తున్న మొదటి ప్రభుత్వంగా కాంగ్రెస్ పెరు సంపాదించిందని విమర్శించారు. 5 ఎకరాలకు పూర్తిగా రైతుబరోసా నిధులు జమ కాలేదనడానికి తానే ప్రత్యేక్ష సాక్షి అని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ అన్నారు. తనకు 4 ఎకరాల 33 గుంటల వారసత్వ భూమి ఉందని వ్యవసాయ శాఖ అధికారి వద్ద అన్ని విధాలుగా అరులుగా గుర్తించబడ్డ పట్టదారుడినని పేర్కొన్నారు. అధికారులు అందజేసిన రైతుబరోసా ఎలిజిబుల్ సమాచారాన్ని సైతం సాక్షం కింద అందజేస్తున్నాను. మంత్రులు ఇకనైనా అబద్ధాలు మానాలని ఇచ్చేంతనే ఇవ్వాలి కానీ అబద్ధాలు చెప్పి అమాయకమైన రైతులను ఇలా అబద్ధాల హామీలతో నమ్మక ద్రోహం చేయొద్దని అన్నారు. స్థానిక ఎన్నికల కోసం ప్రభుత్వం చేస్తున్న ఒక డ్రామా గా దీన్ని ప్రజలు గమనిస్తున్నారని ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

# వైభవోపేతంగా శ్రీ సంతాన గోపాలకృష్ణ యాగం





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 19, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ పట్టణ శివారులో గల సాకెర శ్రీ సత్యనారాయణ స్వామి, శివపంచాయతన, కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రీ సంతాన గోపాలకృష్ణ యాగం వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ పర్యవేక్షణలో కొరుట్లకు చెందిన సేనాపతి కృష్ణచంద్ర వేదమంత్రాల మధ్య కార్యక్రమం ఆసాంతం ఆధ్యాత్మిక భక్తిభావనలో సాగింది. మొదట అఖండ జ్యోతిప్రజ్వలన ,విశ్వక్సేనారాధన ,వాసుదేవ పుణ్యాఃవాచనం ,రక్షాబంధనం ,శోడశ కళశ స్థాపన అనంతరం హోమకుండంలో అగ్నిప్రతిష్ట చేసి పంచసూక్త హవనం ,శ్రీ సంతాన గోపాలకృష్ణ శత నామ స్తోత్ర సహిత సంతాన గోపాలకృష్ణ మూల మంత్రంచే యాగం నిర్వహించారు. దీని సంతానార్థులచే సంతాన గోపాలకృష్ణ స్వామి విగ్రహానికి క్షిరాభిషేకం, అర్చన ,సంతాన పాయస నివేదన గావించారు. ఈ యాగ సమాప్తిలో స్థానిక వ్యాపారవేత్తలైన ఆమెడ కిషన్ ,ముత్యం సంతోష్ గుప్తలచే పూర్ణాహుతి చేశారు. ఈ యాగానికి వివిధ ప్రాంతాలకు చెందిన సంతానార్థులు దంపతులుగా కూర్చుని యాగ ప్రసాదమైన సంతాన పాయసాన్ని స్వీకరించారు. యాగ నిర్వాహకులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ మాట్లాడుతూ ఈ యాగం చేసుకున్న దంపతులు



యాగం ఎంత భక్తి శ్రద్ధలతో చేసుకున్నారో అంత నియమ నిష్టలతో మండలంరోజులు సంతానగోపాలకృష్ణ జపానుష్టానములు చేసుకోవాలని సూచించారు. నియమాలను చక్కగా పాటించినప్పుడే ఆ సంతాన గోపాలకృష్ణ అనుగ్రహం పరిపూర్ణంగా కలుగుతుందని అన్నారు. యాగానికి వచ్చిన భక్తులకు సంతానగోపాలకృష్ణ మంత్రోపదేశం చేయించారు. కార్యక్రమ అనంతరం బ్రాహ్మణోత్తములైన నాలం వెంకటరమణ జ్యోషి ,సోన కట్టె కళ్యాణ్ ఆచార్య, సంతోష్‌లు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ యాజమాన్య సభ్యులైన ఆమెడ కిషన్ ,ముత్యం సంతోష్ లు వచ్చిన భక్తులందరికీ షడ్రసోపేతమైన భోజనాలను ఏర్పాటు చేశారు.

# గ్రామ రెవెన్యూ సదస్సులు ప్రజలకు భరోసా కలిగిస్తున్నాయి







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 19, (ప్రజాజ్యోతి) :** భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు గ్రామస్తులకు అద్భుత ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పరిష్కారాన్ని ఆశిస్తూ ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ప్రజలంతా గ్రామ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ సమస్యలు తెలియజేయాలని సూచించారు. కర్షల గుట్ట సర్వే నం.582లో ఉన్న భూ సమస్యలను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో, వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ సదస్సులో రైతులు సమర్పించిన ప్రతి దరఖాస్తుపై రసీదు ఇవ్వాలని, పూర్తి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే సర్వేయర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి భూ సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, శుభ్రత పట్ల నిరంతర శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వంటగది పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరీక్షించారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, ఇప్పటి నుంచే లక్ష్యాన్ని ఏర్పరచుకుని బోర్డు పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నట్టుగా ప్రజల్లో విశ్వాసం పెరిగేలా బోధన చేయాలనీ, వందశాతం హాజరు నమోదు కావాలన్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలు, యూనిఫాంలు, సైన్సు పరిజ్ఞానాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులు అభిలాష్ (నెట్ బాల్), రమ్య (బేస్ బాల్) జాతీయ స్థాయిలో విశిష్ట ప్రదర్శన కనబరిచినందుకు వారిని కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఈఓ రామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ప్రైవేటు పాఠశాలలపై దృష్టి సారించండి
- బోథ్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు మున్సిఫ్



**బోథ్, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలని సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని బోథ్ శాఖ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు మున్సిఫ్ బోథ్ మండల విద్యాధికారికి గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిప్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నేటికీ సౌకర్యాలు లేకుండా కొట్టుమిట్టాడుతున్నాయని వాటిపై దృష్టి సారించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే బడుల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని తెలిపారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల విచ్చలవిడి ఫీజులు ఆగడాలపై దృష్టి సారించి హనుమంతుడు లేని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ పక్కాగా పగడ్బందీగా అమలయ్యేలా చూడాలని ఎంఈఓ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహాయ పరికరాల దరఖాస్తు గడువు ఈ నెల 27వ తేదీ వరకు పొడిగింపు

జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్

**కొమరంభీం జిల్లా ప్రతినిధి జూన్ 19 ప్రజాజ్యోతి :** దివ్యాంగులకు సహాయ పరికరాల కొరకు వికలాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో దరఖాస్తు గడువును ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తక్కువ గడువు కారణంగా ఎంతోమంది అరత గల దివ్యాంగులు దరఖాస్తు చేసుకోలేకపోయారని అందువలన దరఖాస్తు గడువును ఈ నెల 27వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, అరులైన దివ్యాంగులు నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలి

- టి.జి.డబ్ల్యూ.ఆర్.ఎస్. బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.యాదగిరి




**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 19 ప్రజాజ్యోతి :** దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగాను కొంత సమయం కేటాయించుకోవాలని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని టి.జి.డబ్ల్యూ.ఆర్.ఎస్. %ఇ% బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.యాదగిరి అన్నారు. గురువారం అంతర్జాతీయ యోగా దశాబ్ది వేడుకలు పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని టి.జి.డబ్ల్యూ.ఆర్.ఎస్. బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన యోగ, ఆయుర్వేదిక్ వైద్య శిబిరానికి అడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు శిల్పా మోహన్ తో కలిసి హాజరయ్యారు సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరు నిత్యం యోగా కొరకు కొంత సమయం కేటాయించుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శంకర్ గౌతమి యోగా శిక్షకులు జీవన్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఖానాపూర్ జూన్ 19 (ప్రజాజ్యోతి) :** దేశంలో అలుముకున్నచీకటిని తొలిగించడానికి, కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నఫ్ రత్ చోడో భారత్ జోడో యాత్రను చేపట్టి దేశాన్ని ఏకతాటిపై తెచ్చిన మహానేత రాహుల్ గాంధీ అని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ అగ్రనేత,ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని పేదల పక్షాన నిలబడి పోరాడుతున్న ఏకైక యోధుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. త్యాగాల కుటుంబం నుండి వచ్చిన జన నాయకుడని అన్నారు. భవిష్యత్తు తరాల బాగు కోసం ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ ని ప్రధాని మంత్రి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో పని చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత స్థాయికి ఎదగాలి వారణాసి ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జోన్ 19( ప్రజాజ్యోతి) :** చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని,ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల వారణాసిలో ఐఐటీ సీటు సాధించిన పెందుర్ విఘ్నేశ్వర్ అనే విద్యార్థిని ఎమ్మెల్యే గారు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.విఘ్నేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ప్రసిద్ధి గాంచిన వారణాసి ఐఐటీ విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజినీరింగ్ లో సీటు సాధించడం హర్షణీయమని అన్నారు.ప్రతి ఒక్కరూ విఘ్నేశ్వర్ లాంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్ గోండు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెస్రం గంగారాం, పెందుర్ ప్రభాకర్,మాధవ్, విఘ్నేశ్వర్ తండ్రి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అరులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు



**లక్ష్మణచాంద, జూన్ 19 (ప్రజా జ్యోతి) :** అరులైన పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటెల శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున మండలంలోని పార్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రతి ఇంటికి ఒక బెడ్ రూమ్, హాలు, వంటగది, టాయిలెట్ తో సహా దాదాపు 100 నుండి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు, నరేష్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ మండల మైనారిటీ నాయకులు అజ్గర్, హౌసింగ్ ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రైతులకు బాసటగా రైతు భరోసా

- బుధవారం నాటికీ 156.95 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ
- కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 19, (ప్రజాజ్యోతి) :** వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం క్రమంగా రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం రూ.156.95 కోట్ల రైతు భరోసా నిధులు విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,54,195 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా నిధులు చేరాయని వివరించారు. మిగిలిన రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ఈ పథక ప్రయోజనమని పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గడం వల్ల సాగు పనులను ముందుగానే ప్రారంభించేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్పష్టంచేశారు. పంట ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

## దేశ రాజకీయాలను శాసిస్తున్న రాహుల్ గాంధీ



**బోథ్, జూన్ 19 (ప్రజా జ్యోతి) :** బోథ్, మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో గురువారం కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి మాట్లాడుతూ వర్తమాన రాజకీయాలలో దేశంలో ఉన్నటువంటి సమస్యలు వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న నేత రాహుల్ గాంధీ అని దేశ రాజకీయాలను శాసిస్తున్నాడని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి అన్నారు. అలాగే లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నేత, భారత రాజ్యాంగ రక్షణ కోసం, దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేపట్టి దేశ పరిస్థితులను అవగాహన చేసుకున్న రాజకీయ నేతగా, కులగణన, ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతూ బడుగుల రాజ్యానికి కృషి చేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, అనిల్ అప్ప, ఉమేష్, భోజన్న, మహమ్మద్, మోహన్, రాజేష్, ఆబూద్, రహీముద్దీన్,హసిబ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల అక్షర స్కూల్ విద్యార్థి నవోదయలో సత్తా చాటిన అరవింద్



**గద్వాల( ప్రజా జ్యోతి) జూన్ 19:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అక్షర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి ఏ,అరవింద్ జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకమైన నవోదయ విద్యాలయం నిర్వహించిన పరీక్షా ఫలితాల్లో ఇంటర్ ఫస్టియర్ కి ప్రవేశం కొరకు నిర్వహించిన ఫలితాల్లో సీటు సాధించిన ఎ,అరవింద్. అభినందించిన తల్లిదండ్రులు తల్లిదండ్రులు మాట్లాడుతూ..అక్షర కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రతన్ కుమార్ మాట్లాడుతూ, మా అబ్బాయి ఏ, అరవింద్ ఇంటర్ కి నవోదయలో సీటు రావడం చాలా సంతోషంగా ఉంది మా అబ్బాయికి ఎలాంటి కోచింగ్ లేకుండానే మా స్కూల్లోనే అందరి విద్యార్థులతో పాటు చదువుకుంటూ నవోదయకు ఎన్నిక కావడం చాలా సంతోషమని మాట్లాడడం జరిగింది.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- ఎర్రవల్లి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో**





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 19:** అలంపూర్ మాజీ ఏఐసిసి కార్యదర్శి శాసనసభ్యుడుఎస్ ఎ, సంపత్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం భారత దేశ కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎర్రవల్లి చౌరస్తా లో కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విరాపురం తమ్మారెడ్డి,సోమనాద్రి, గార్లపాడు అల్లా బకాష్, పూటాన్ దొడ్డి జగన్నాథం, షేక్పల్లి యువరాజ్,నరసింహ, ఎర్రవలి మాజీ ఉపసర్పంచ్ వెంకటన్న, బీచుపల్లి రాజు, యక్తపురం రమేష్, కొండపేట వెంకటాన్న, ఉమాపతి నాయుడు, ఆకెపోగు ప్రభాకర్, వల్లూరు జమ్మన్న, జయన్న,కేఆర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలు ప్రారంభమైన

## అందుబాటులోకి రాని నూతన తరగతి గదులు

**- ప్రభుత్వ పాఠశాలలోని అసంపూర్తి నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఏబీవీపీ డిమాండ్**





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 19 (ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు ప్రారంభమైన అందుబాటులోకి రాని నూతన తరగతి గదులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని మండల విద్యాశాఖ అధికారి సమస్యల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వినయ్ కుమార్ మాట్లాడుతూ.. మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు విద్యార్థుల ఆదరణ పెరుగుతున వారికి కనీస మౌలిక వసతులు లాంటి అదనపు తరగతి గదులు,డైనింగ్ హాల్, టాయిలెట్స్ వంటివి మాత్రం ఇంకా దురగనే ఉన్నాయి. 2 సంవత్సరాలు పైగా పాఠశాలలో నిర్మాణాలను ఇంకా పూర్తి చేయలేదు. ఈ విషయమై పలు మార్లు విద్యార్థి పరిషత్ నాయకులు ప్రధాన ఉపాధ్యాయులకు విన్నవించగా కాంట్రాక్టర్ లా నిర్లక్ష్యం అంటూ బదులిస్తున్నారు. పాఠశాలలకు ప్రధాన ఉపాధ్యాయులు మారారు కానీ పాఠశాలలోని సదుపాయాలు మాత్రం మారలేదు. గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు శ్రేయసు కొరకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో విద్యార్థుల సమస్యల పట్ల తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నవీన్, నిఖిల్, సాయి రామ్, సందీప్,నాని, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

### బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ కోసం

## స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే అధికారులు





**దేవరకద్ర జూన్ 19 ప్రజా జ్యోతి** ప్రతిష్టాత్మకమైన బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ మరియు దాని అనుబంధ సంస్థల ఏర్పాటుకు సంబంధించి మండల పరిధిలోని చౌదర్ పల్లి బస్వాయి పల్లి గ్రామ శివారులలోని ప్రభుత్వ భూమిని గురువారం అధికారులు మరియు శాస్త్రవేత్తలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి స్థలాన్ని పరిశీలించాలి. ఈ సందర్భంగా దేవరకద్రకు వచ్చిన జనరల్ ఆఫ్ బ్రహ్మోస్ డైరెక్టర్ డాక్టర్ జైతీర్థ్ జోషి,కి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, కి బ్రహ్మోస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. సాంబశివ ప్రసాద్ కి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బీచుపల్లి ఆంజనేయ స్వామిని

## దర్శించుకున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

**- మంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 19:** గురువారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచుపల్లి ఆంజనేయ స్వామి దర్శనానికి రావడంతో మంత్రికి ఘన స్వాగతం పలికిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ కలిసి బీచుపల్లి ఆంజనేయ స్వామి దర్శనానికి స్వాగతం పలికారు,ఈ కార్యక్రమంలో గట్టు తిమ్మప్ప,గడ్డం కృష్ణారెడ్డి ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## నాగర్‌కర్నూల్‌ను విద్యా హబ్‌గా తిర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**








**నాగర్ కర్నూల్ : జూన్ 19 ప్రజా జ్యోతి** నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని విద్యా హబ్ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ మాధవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.తాను ఎమ్మెల్యేగా గెలిచాక అనేక సార్లు సందర్శించాని,1967లో ప్రారంభమైన ఈ కళాశాల దుస్థితి నన్ను కలచి వేసిందని దీంతో మంచి భవననిర్మాణం చేపట్టాలని నిర్ణయించికొని ఒక్కమాట చెప్పగానే మన నాగర్ కర్నూల్ జిల్లా ముద్దు బిడ్డ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 9కోట్లు మంజూరు చేశారని ఇందుకోసం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నారు.కళాశాలకు నిధుల మంజురుతో పాటుగా వర్క్ ఆర్డర్ కూడ రిలీజ్ అయ్యిందని కళాశాల డిజైన్ అన్ని రకాల సౌకర్యాలతో ఉండేలా చేపడతామని అన్నారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా కళాశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని,నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యిందని,ఏ చదువైనా నాగర్ కర్నూల్ లోనే చదివేలా విద్యా కేంద్రాలను ఏర్పాటు చేపడతామని అన్నారు.అనంతరం లెక్చరర్లు,విద్యార్థులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ,లెక్చరర్లు,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### మంత్రి వారికి శ్రీహరిని

## ఘనంగా సన్మానించిన బీసీ ఐక్యవేదిక బృందం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 19 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడలు యువజన శాఖ మంత్రిగా నియమితులై పదవి బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా బీసీ ఐక్యవేదిక సభ్యులు గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతివై ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ సామాజిక ఉద్యమభినందనలు. తెలియజేసి వారి ఫోటోతో ఉన్న చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది. తెలంగాణ బీసీ?ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.రామాంజనేయులు గౌడ్, రాష్ట్ర కోశాధికారి జి.రంగప్ప యాదవ్, ఉమ్మడి మహబూబ్ నగర్. జిల్లా అధ్యక్షులు కుమ్మరి రాజు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.లింగం గౌడ్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు.రాజశేఖర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి వి.రవికుమార్ నారాయణపేట నియోజకవర్గ నాయకులు. అమర్,రామాంజనేయులు,మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ సత్యనారాయణ,యువత అధ్యక్షులు కె.అశోక్ గౌడ్,యువత ప్రధాన కార్యదర్శి బంగారు తిరుమలేష్,కుర్వ నవీన్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- ప్రజలతో మర్యాదగా మాట్లాడాలి**

**- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**






**నాగర్ కర్నూల్ : జూన్ 19 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి సబ్ డివిజన్ లో గల వెల్దండ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.అనంతరం రికార్డులు,క్రైమ్ ఫైల్స్, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి . కేసుల దర్యాప్తులో సాంకేతికత పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్రజలతో మర్యాదగా ఉండాలని,పోలీసుల పట్ల గౌరవం పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రతి గ్రామం పైన సిబ్బంది అందరికీ అవగాహన కలిగి ఉండాలని,పెట్రోలింగ్,బ్లూ కోర్ట్ విధులు విధిగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జయంతి వేడుకలు



**అడ్డా జూన్ 19 (ప్రజా జ్యోతి)** రాహుల్ గాంధీ జయంతి వేడుకలను అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి

**- జులై నెలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ**

**- నా హయాంలో 150 పడగల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కావడం నా అదృష్టం: మంత్రి వాకిటి శ్రీహరి**





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 19 (ప్రజా జ్యోతి):** పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో 46 కోట్లతో నూతనంగా నిర్మాణం చేస్తున్న150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించారు. అనంతరం 200 కోట్లతో మండలంలోని గోలపల్లి గ్రామ సమీపంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎంతో ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలోని పేద పిల్లల భవిష్యత్తు కోసం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుచేసి అందరూ కూడా స్కూల్ కాంపౌండ్ లో సమానమే అందరికీ నాణ్యమైన విద్య అందించాలన్న ఉద్దేశంతో మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. మఖ్తల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు రైతుల స్వచ్ఛందంగా వచ్చి తమ భూములు ఇవ్వడం 22 ఎకరాలలో 200 కోట్లతో 2500 మంది విద్యార్థులను ఒకే చోటకు చేర్చి కార్పొరేట్ పాఠశాల స్థాయిలో విద్యను అందించేందుకు గాను అధునాతనమైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కాబోతుంది కాబట్టి నా జీవితం ధన్యమైందని మంత్రి అన్నారు. వచ్చే నెలలో 200 కోట్లతో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం భూమి పూజ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మఖ్తల్ కు విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బికేర్ ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, కోళ్ల వెంకటేష్, డిస్ట్రిక్ సర్వేయర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 19 :** అన్ని వర్గాల ప్రజలకు చట్టసభల్లో సమన్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణం లోని ఆర్ అండ్ బి అతిథి గృహం తెలంగాణ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బర్త్ డే కేక్ నుహాకట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారి ఆదేశానుసారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోహకులగణన చేయించిహా బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో చట్టం చేసినట్లు ఆయన తెలిపారు.ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే ఇప్పటివరకుహరాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్ లో పొందుపరచలేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ టి పిసిసి ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్ మిథున్ రెడ్డి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ ఎన్ పి వెంకటేష్ మారేపల్లి సురేందర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ వేముల కృష్ణయ్య ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా ఐఎన్టీయుసి రాములు యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత గంజి ఆంజనేయులు నాయకులు ఫయాజ్ అజ్మత్ అలి అవేజ్ నవనీత ఎస్సీ. ఎస్టీ. ముదిరాజ్ .గౌడ యాదవ కుల సంఘాలు మహిళా సంఘాల సభ్యులు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



- రాహుల్ గాంధీ ఉద్యమంతో బీసీ కులగణన
- రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని రక్తదాన శిబిరం
- హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్



**ఆత్మకూరు, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరిపారు. భారతదేశ సంక్షేమం కోసం ప్రాణ త్యాగాలు చేసిన రాహుల్ గాంధీ కుటుంబం ఉద్యమంతో బీసీ కులకన జరుగుతుందని యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ అన్నారు. గురువారం పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, యువకులు,100 మంది రక్తదానం చేసారు. పరకాల నియోజకవర్గంలో 5 వేల నోట్ నోట్ బుక్స్ లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ మాట్లాడుతూ.. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ దేశంలో పాదయాత్ర చేసి ఉద్యమాన్ని ముమ్మరం చేయడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి బీసీ కులగణన చేస్తుందన్నారు. నాడు భారతదేశం కోసం దివంగత ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లు ప్రాణ త్యాగాలు చేసి భారతదేశ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ లేక అన్యాయం జరుగుతుందని గుర్తించి ఉద్యమం చేసి ప్రధానకు అధ్యుడైన రాహుల్ గాంధీకి దేశ బీసీలందరూ రాహుల్ గాంధీకి రుణపడి ఉంటారన్నారు. 100 మంది యువకులు రక్తదానాన్ని చేశారు వారందరినీ ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు అభినందిం చారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పనుల్లో కూడా యువత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ ఎంతో రిస్కు తీసు కొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు వారిని సమన్వయ కమిటీ సభ్యులు, మండల నాయకులు అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, ఇంచార్జి మనోజ్, రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు, ముద్దం సాంబయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్, శ్రవణ్, దామెర అధ్యక్షులు నల్ల సుధాకర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్య క్షులు మంగరాజు, సిలువేరు రాజు, ప్రవీణ్, పోలేపక కార్తీక్, పిట్టల రాజకుమార్, కరీం పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు




– కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో

**ఎల్కతుర్తి జూన్ 19 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిలుగుల గ్రామంలో ఘనంగా ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జిలుగుల బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పక్షాన రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు, 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం వారసులు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని అన్నారు. రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచి, ఆ తదుపరి ఎఐసిసి అధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని వహించారన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు 3500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి, అదే విధంగా న్యాయ యాత్ర ద్వారా పేద అట్టడుగు వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమంతో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తెలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో ఈ దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, మాజీ ఉప సర్పంచులు తంగేళ్ల ప్రవీణ్ కుమార్, ముచ్చ బుచ్చిరెడ్డి, నాయకులు ముచ్చ తిరుపతి రెడ్డి, బిల్లా ప్రభాకర్, కుక్కల రాయమల్లు, ముష్కే రవి వర్మ, మిరియాల మల్లారెడ్డి, గూటం సమ్మిరెడ్డి, ఆరేపల్లి ప్రభాకర్, ఆరెపల్లి సారయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే రాష్ట్ర కులగనన

- బావి భారత దేశ ప్రధానమంత్రి..
- భారత రాజ్యాంగ పరిరక్షకులు రాహుల్ గాంధీ.
- ఘనంగా మండల కేంద్రంలోని జన్మదిన వేడుకలు.
- యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి)



**ఎల్కతుర్తి జూన్ 19 (ప్రజా జ్యోతి) :** భారత్ జోడో యాత్ర పేరుతో దేశమంతటా యాత్ర చేసి దేశప్రజల సమస్యలు వింటూ ఎన్డీఏ ప్రభుత్వంపై ప్రజల తరఫున పోరాడుతున్న యువ నాయకుడు బావి భారత దేశ ప్రధానమంత్రి భారత రాజ్యాంగ పరిరక్షకులు రాహుల్ గాంధీ అని అన్నారు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి) గురువారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి బస్టాండ్ ఆవరణలో పండ్లు పంపిణీ చేసి బాణాసంచెలు పేల్చి సంబరాలు చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ. యువ నాయకులు రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కులగనన ప్రక్రియ జరిగిందని ఇదే కులగనన దేశమంతటా చేసే విధంగా స్ఫూర్తినిచ్చిందని తెలిపారు భారత్ జోడో యాత్ర పేరుతో వివిధ రాష్ట్రా లలో కాశ్మీర్ టు కన్యాకుమారి దాకా యాత్ర చేసి దేశ ప్రజల సమస్యలు తెలుసుకొని ఎన్డీఏ ప్రభుత్వంపై పార్లమెంట్ లో ముచ్చెమటలు పట్టిస్తున్న నాయకులు రాహుల్ గాంధీని పేర్కొన్నారు భారత రాజ్యాంగ పరిరక్షకుడని బావి భారత దేశ ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ అని తెలిపారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజీ, సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లిపోగు రమేష్ బాబు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరావు, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, మాజీ వార్డు సభ్యులు అంబాల స్వామి,రావుల రమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హింగె శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాణికిరణ్, ఈర భీమ్ రాజ్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మంద సుమన్ గౌడ్, బిల్లు, శ్రీనివాస్, బాబు, కళ్యాణ్, రంజిత్ రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**భీమదేవరపల్లి జూన్ 19 ప్రజాజ్యోతి :** భారత దేశ భావి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టింపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు.

గురువారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాక జోడో యాత్ర చేసి దేశాన్ని సంఘటితం అని చేశారని, యూపీఏ హయాంలో రెండుసార్లు ప్రధాని పీఠాన్ని అధిరోహించే అవకాశం వచ్చినప్పటికీ తృణప్రాయంగా పదవిని వదులుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో కులగనన అనే అంశాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకుడని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్రంలో కులగనన నిర్వహించడం జరిగిందన్నారు. కేవలం రాహుల్ గాంధీ సూచన మేరకే కేంద్ర ప్రభుత్వం దేశంలో కులగనన చేయాలని నిర్ణయించారని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టిపెల్లి ఐలయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, కొత్తకొండలో సిద్దమల్ల వెంకటేష్, యాటపోలు శ్రీనివాస్ రాజమణి, పిడిశెట్టి కనకయ్య, పూదరి రవీందర్, లక్ష్మణ్ నాయక్, చింత రాజు, కొంగంద సమ్మయ్య, కంకల సమ్మయ్య, నారగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ కుమార్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, ప్రెస్ కొమురయ్య, మంగ రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జల సంరక్షణ పనులను పరిశీలించిన జిల్లా నోడల్ అధికారి చైతన్య




**రాయపర్తి, జూన్ 19, ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన భూగర్భజల సంరక్షణ పనులకు సంబంధించి పరిశీలన కై జల సంచాయ్ – జల భాగీరథి కార్యక్రమం లో భాగంగా నేషనల్ వాటర్ మెషిన్ సంబంధించిన వరంగల్ జిల్లా నోడల్ ఆఫీసర్ చైతన్య గురువారం మండలం లో పలు గ్రామాలు సందర్శించటం జరిగింది తిరుమలయా పల్లి కొండూరు ,బురహాన్ పల్లి, కాట్రపల్లి, కొలన్ పల్లి పోతిరెడ్డిపల్లి ,కిష్టాపురం మొరిపిరాల ,సన్నూరు, మైలారం ,రాయపర్తి జగన్నాధపల్లి ,ఊకల్లు, కొత్తూరు బందనపల్లి ,హౌసలకుంట తండా గ్రామాలలో ఇంకుడు గుంతలు, ఫారం పాండ్లు, రూఫ్ టాప్ వాటర్, హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, ఇతర నీటి నిల్వ పనులను సందర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఏ.పీ.ఓ డి. కుమార్ గౌడ్ ఈ సీ ప్రవీణ్, సి.టి.ఏ లు సురేష్, సుధాకర్, టి.ఏలు కిషన్ రెడ్డి వెంకన్న ,యాకూబ్ పాషా పంచాయితీ కార్యదర్శి లు వినోద్ విజయేందర్ రాజు మహేందర్, అంబేద్కర్, రాకేష్, ఆస్మా, రాధిక, వెంకటేష్ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు యాకలక్ష్మి, సుధాకర్, కవిత, అరుణ సృజన దేవేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**రాయపర్తి జూన్ 19 ప్రజాజ్యోతి :** కొండూరు గ్రామంలో ఎఐసిసి అగ్రనేత పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించిన పార్టీ నేతలు, కార్యకర్తలు ఆనందోత్సాహాల నడుమ ఉత్సాహ భరితంగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశానికి విశ్వసనీయత కలిగిన, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే నిజమైన ప్రజానాయకుడు ఆయన నాయకత్వంలో దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యం బలపడుతు న్నాయి. ఆయన జన్మదినాన్ని మనం ఈరోజు ఒక్క వేడుకగా కాదు, భావితరాలకు ఆశాజ్యోతి చూపించే ఉద్యమంగా జరుపుకుంటున్నాం. ఈ పుణ్యదినాన్ని పురస్కరించుకొని ప్రతి కార్యకర్తలో ఆత్మవిశ్వాసం, సేవాభావం పెరగాలి. రాహుల్ గాంధీ ఆశయాలు సాకారం కావాలని మనమంతా కలిసి కృషి చేయాలి, అని వారు అన్నారు.వేడుకల్లో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తల ఉత్సాహాన్ని పెంచుతూ, పార్టీ పట్ల భవిష్యత్‌లో అంకితభావంతో పనిచేయాలని ప్రేరణనిచ్చాయి.

## భూభారతి పథకం గడువు పెంచాలి, డిప్యూటీ తహసిల్దార్‌కి వినతి పత్రం



**శాయంపేట జూన్ 19 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి పథకం గడువు పెంచాలని బహుజన సంక్షేమ సంఘం బిఎస్‌ఎస్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి దరఖాస్తు గడువు పెంచాలని చాలామంది పేద రైతులు ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక దరఖాస్తు చేసుకోలేదని ఇంకో వారం రోజులు గడువు పెంచాలని డిప్యూటీ తహసిల్దార్ ని కోరమన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపెల్లి క్రాంతి కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సుమన్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి విజయ్ కుమార్, కిరణ్ బాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**శాయంపేట జూన్ 19 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో భారత దేశ భావి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాక జోడో యాత్ర చేసి దేశాన్ని సంఘటితం చేశారని, యూపీఏ హయాంలో రెండుసార్లు ప్రధాని పీఠాన్ని అధిరోహించే అవకాశం వచ్చినప్పటికీ తృణప్రాయంగా పదవిని వదులుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో కులగనన అనే అంశాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకుడని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్రంలో కులగనన నిర్వహించడం జరిగిందన్నారు. కేవలం రాహుల్ గాంధీ సూచన మేరకే కేంద్ర ప్రభుత్వం దేశంలో కులగనన చేయాలని నిర్ణయించారని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసని చంద్రప్రకాశ్, మారపల్లి రవీందర్, చిందం రవి, వైనాల కుమారస్వామి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, వెంకటరాజి రెడ్డి, చింతల రవిపాల్, మామిడిపల్లి సాంబయ్య, గజ్జి ఐలయ్య వరదరాజు మార్కండేయ, మారపల్లి రాజేందర్, వల్లందాసు రాము చిరంజీవి, రవి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాల ప్రొఫెసర్ నరసింహారావుకు డాక్టరేట్



**హసన్ పర్తి, జూన్-19(ప్రజాజ్యోతి) :** వరంగల్ కిట్స్ కళాశాలలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ముచ్చర్ల నరసింహారావు కు పంజాబ్ రాష్ట్ర జలంధర్ యొక్క ఫగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్ పి యు -పంజాబ్ ) పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసింది. నరసింహారావు తన పిహెచ్‌డి థీసిస్‌ను ఫాల్ట్ టాలరెంట్ మల్టీలెవల్ ఇన్వర్టర్స్ ఫర్ సోలార్ వాటర్ పంపింగ్ అప్లికేషన్స్ అనే అంశంపై తన పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారు. ఆయన ఎల్ పి యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎస్. కార్తిక్, కిట్స్ వరంగల్‌లోని ఈఈఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎ మధుకర్ రావుల సంయుక్త పర్యవేక్షణలో ఆయన తన పరిశోధనను పూర్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ రెడ్డి, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, ఈఈఈ హెడ్, డాక్టర్ జి. రాజేందర్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్ఓ. డాక్టర్ డి. ప్రభాకర చారి లు నరసింహారావు పిహెచ్‌డిని పొందడం పట్ల ఆయనను అభినందించారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

– పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ



**దామెర, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్అధ్యక్షులు కె ఆర్ దిలీప్ సూచనలతో దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు జన్మదిన వేడుకలు జరిపారు. పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత, ఎంపీ శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం రోజు దామెర మండల కేంద్రంలో కేక్ కట్ చేసి మొక్కలు నాటి మండలంలోని దామెర మరియు ఊరుగొండ మరియు ముస్త్యాలపల్లి గవర్నమెంట్ స్కూల్ లో పిల్లలకు నోట్స్ బుక్ పంపిణీ చేసి ఘనంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామెర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దురిశెట్టి బిక్షపతి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి గడాల నరేష్, కార్యదర్శి రతన్, ఉపాధ్యక్షులు జంగిల్ వెంకటేష్ ఉపాధ్యక్షులు జల్ల ప్రవీణ్, సర్పంచి దుబ్బాసి రాజేందర్, జన్ను రామచందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాసమల్ల కిరణ్, పోలేపాక బిక్షపతి, పోలేపాక ప్రశాంత్, గడ్డం వెంకటేష్, దామెర సతీష్, సదరం లింగయ్య, గొల్లపల్లి శ్రీను, కప్పకాయల అరుణ, సిల్వర్, రణధీర్, దండు రాహుల్, జన్ను కుమార్, మండల ఎంతఈ లకావత్ రాకేశ్ కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి



**హసన్ పర్తి, జూన్-19(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం సీతానాగారం గ్రామానికి చెందిన సూదుల రవీందర్ రెడ్డి(59) అనే రైతు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. మృతుడు రవీందర్ రెడ్డి గురువారం రాత్రి ముచ్చర్ల గ్రామ శివారులోని తన వ్యవసాయ భూమి వద్ద వరి నారుకు నీళ్లు పెట్టడానికి వెళ్లి విద్యుత్ ఘాతానికి గురై మరణించినట్లు హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చేరాలు తెలిపారు.మృతుడు రవీందర్ రెడ్డికి భార్య,ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**భీమదేవరపల్లి జూన్ 19 ప్రజా జ్యోతి :** భారత దేశ భావి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టింపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. గురువారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాక జోడో యాత్ర చేసి దేశాన్ని సంఘటితం అని చేశారని, యూపీఏ హయాంలో రెండుసార్లు ప్రధాని పీఠాన్ని అధిరోహించే అవకాశం వచ్చినప్పటికీ తృణప్రాయంగా పదవిని వదులుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో కులగనన అనే అంశాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకుడని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్రంలో కులగనన నిర్వహించడం జరిగిందన్నారు. కేవలం రాహుల్ గాంధీ సూచన మేరకే కేంద్ర ప్రభుత్వం దేశంలో కులగనన చేయాలని నిర్ణయించారని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టిపెల్లి ఐలయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, కొత్తకొండలో సిద్దమల్ల వెంకటేష్, యాటపోలు శ్రీనివాస్ రాజమణి, పిడిశెట్టి కనకయ్య, పూదరి రవీందర్ ,లక్ష్మణ్ నాయక్, చింత రాజు, కొంగంద సమ్మయ్య, కంకల సమ్మయ్య,నారగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ కుమార్ , కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, ప్రెస్ కొమురయ్య ,మంగ రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలి

మాజీ జెడ్.పీ.టి.సి రంగు కుమార్ గౌడ్



**రాయపర్తి, జూన్ 19, ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (%౯%) కొలను పెల్లి, జయరాం తండా, ఆరెగూడెం గ్రామంలో రాబోయే స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు ఈ సన్నాహక సమావేశాలు ఆయన గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షుడు లావుడ్యా వాసు అధ్యక్షతన ఏర్పాటు చేయగా కస్తూర్ పార్టీ ఇంచార్జి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పి. ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చిన్నల రాజబాబు, భాషబోయిన సుధాకర్, పార్టీ యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్ స్థానిక నాయకులు అయిన లావుడ్యా నరేష్, వృప్ప, యాకు, సూర్య, వెంకట రావు, జనార్దన్, కుమార్, లఖపతి, దేవాజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

### దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి

తుంగతుర్తి, జూన్ 19, (ప్రజా జ్యోతి):
జిల్లా స్థాయిలో గుర్తింపు వచ్చేలా విద్యార్థులను పాఠశాల దశనుండే విద్యార్థులను మంచి విద్యాబోధనలతో బావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఇక్కడ ఉపాధ్యాయుల కృషి దాతల సహకారం అభినందనీయమని దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రాజి రెడ్డి అన్నారు. తుంగతుర్తి



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా గురువారం పాఠశాల ఉపాధ్యాయులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కానుకబండ మాజీ సర్పంచ్ నెల్లూరు రామచంద్రా రెడ్డి తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఈ పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాల ఎంపిక కావడానికి ఇక్కడ ఉపాధ్యాయుల విద్యార్థులకు మంచి విలువలతో కూడిన విద్యను అందిస్తుంది అంటే ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి స్థానికుల సహాయ సహకారాలు మరవలేని అన్నారు. ఇక్కడి గ్రామీణ పేద బిడ్డలను విజయానికి వైపు నడిపించే స్థాయి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వెంపటి మాజీ ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్వాల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు భాస్కర్, సహదేవ్, కొండగడుపుల యాకయ్య, రవికుమార్, రాజన్న, రాజు, నవీన్ ప్రసాద్, రవికుమార్ బాబు, సునీత, ఇంతియాజ్, మధుకర్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, జూన్ 19 ( ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, పట్టణ అధ్యక్షుడు వంగవీటి. రామారావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పీసీసీ



డెలిగేట్ చింతకుంట్ల.లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల.కోటేశ్వరరావు కౌన్సిలర్ల తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమాన నాయకుడు రాహుల్ గాంధీ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుడు వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాసరావు, గంధం. యాదగిరి, సైదా నాయక్, రహీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్,బాగ్దాద్, తేప్పని శ్రీను, పాశం శ్రీను, నజీర్, సూర్యనారాయణ,భాజాన్, ముస్తఫా, ధావల్, రజనీకాంత్, జనార్ధాన్, ఖాజా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం పుణ్యకార్యం

కోదాడ టౌన్, జూన్ 19 ( ప్రజా జ్యోతి):
సజ్జ సూర్యనారాయణ నాలుగవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు



పేదలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ బాబు అన్నారు. గురువారం కోదాడ పట్టణం హుజూర్నగర్ రోడ్డులో మంచితనానికి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండే సజ్జ సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు సజ్జ త్రివేది, హేమావతి గత నాలుగు సంవత్సరాలుగా వారి తండ్రి పేరు పదికాలాలపాటు ప్రజల్లో గుర్తుండి పోయేలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అనంతరం పేదలకు అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సజ్జ త్రివేది,హైమావతి, నతేష్ కుమార్, సరోజినీ, మోహన్ రావు, నాగమణి, ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన రాజకీయాలు చేద్దాం: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

నాంపల్లి, జూన్,19(ప్రజా జ్యోతి):
రాజకీయ వ్యభిచారం చేయొద్దు- విలువలతో కూడిన రాజకీయం చేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకులు, కార్యకర్తలకు



పిలుపునిచ్చారు. గురువారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో నాంపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.మన కళ్ళ ముందు రెండే రెండు లక్ష్యాలు కనిపిస్తున్నాయని, ఒకటి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడం, మరొకటి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం అందరం ఏకతాటిపై ముందుకొచ్చి అభివృద్ధి చేసుకోవడమన్నారు.దేశం మొత్తం మునుగోడు వైపు చూసే విధంగా మునుగోడు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవాలన్నారు.ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో నాంపల్లి మండలంలోని ముఖ్య నాయకులతో పాటు అన్ని గ్రామాల నుండి వందలాది కార్యకర్తలు హాజరయ్యారు.

# శిథిలావస్థలో పంచాయతీ భవనాలు

-నిర్మాణ దశలోఉన్న పంచాయతీ భవనాలు

-తాత్కాలిక భవనాల్లో కొత్త పంచాయతీలు

-నిధుల జాప్యంతో పంచాయతీ పాలనకు సమస్య

నిడమనూరు, జూన్ 19(ప్రజాజ్యోతి):
గ్రామ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే ప్రభుత్వం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసింది. కానీ ఆ పాలన సాగడానికి పంచాయతీలకు పక్కా భవనాలను నిర్మించడం మరిచింది. నల్లగొండ జిల్లాలో చాలా పంచాయతీలకు భవనాలు లేవు.. ఉన్నవి శిథిలావస్థకు చేరుకున్నాయి. కనీసం మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదు. దీంతో పంచాయతీ పాలకవర్గాలు తమ పాలనను సాగించడం కష్టంగా మారింది.నల్లగొండ జిల్లాలో సగానికి పైగా గ్రామ పంచాయతీలు పక్కా భవనాలకు నోచుకోలేదు. పంచాయతీలకు సొంత భవనాలు లేకపోవడంతో గ్రామ పరిపాలన సజావుగా కొనసాగించడంలో పాలకవర్గాలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే ప్రభుత్వం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసింది. 2019 జనవరి నెలలో పంచాయతీలకు ఎన్నికలు జరిగితే, ఫిబ్రవరిలో పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరాయి. సొంత భవనాలున్న పంచాయతీల్లో పాలనకు ఇబ్బందులు లేకపోయినా మరమ్మతులకు నోచుకోని, శిథిలావస్థకు చేరిన పలు పంచాయతీల్లో ఇబ్బందులు తప్పడం లేదు. ఇదిలాఉంటే రెండేళ్ల కిందట కొత్తగా ఏర్పాటైన పంచాయతీలు చాలావరకు పాఠశాల అదనపు గదులు, అంగన్‌వాడీ భవనాలు, మహిళా సమైక్య భవనాల్లో, మరికొన్ని పంచాయతీలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయి. పంచాయతీలకు పక్కా భవనాలు లేనిచోట



సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు.హా

**మరమ్మతులకు నోచుకోని పంచాయతీ భవనాలు:**

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలో మొత్తం 29గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 12 పంచాయతీలకు సొంత భవనాలు ఉన్నాయి. సొంత భవనాలు కలిగిన పంచాయతీల్లో 11భవనాలు మాత్రమే మంచి స్థితిలో ఉన్నాయి. 11పంచాయతీల భవనాలు మరమ్మతులు చేపట్టాల్సిన పరిస్థితిలో ఉన్నాయి. మరో 03పంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరాయి. నూతనంగా మంజూరైన 03(నిడమనూరు,ఊట్కూరు,సోమారిగూడెం) పంచాయతీ భవనాలు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి.మరో ఒక పంచాయితీ భవనం మాత్రం ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతుంది.అదేవిధంగా కాగా నూతనంగా ఏర్పడిన పంచాయతీలు సొంత భవనాలకు నోచుకోలేదు. రెండేళ్ల కిందట కొత్తగా ఏర్పాటైన 07పంచాయతీలకు తాత్కాలిక భవనాల్లో విధులు కొనసాగుతున్నాయి.ఇటీవలే ఒక పంచాయతీ భవనం నిర్మాణ పనులు పూర్తి కావడంతో గత నెలలో పార్వతీపురం పంచాయతీ భవనం ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ప్రారంభించారు.

**శిథిలావస్థలో వెనిగండ్ల పంచాయతీ భవనం:**

24ఏళ్ల క్రితం నిర్మించిన వెనిగండ్ల గ్రామపంచాయతీ భవనం నేడు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు భవనం గోడలు బీటలుబారి పెచ్చులూడుతున్నాయి. పంచాయతీ భవనం ఎప్పుడు కూలిపోతుందోనని గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, మాజీ మండలసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడుపోలేడేవిడ్ ,పాలకవర్గం ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాల కోసం మాత్రమే కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు.పంచాయతీ భవనం పాతది కావడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ఆందోళన ఉందని నెలకొంది. గ్రామస్థులు పలుమార్లు నాయకులదృష్టికి, అధికారుల దృష్టికి తీసుకపోయినప్పటికీ నేటికి నూతన పంచాయతీ భవనం మంజూరు కాకపోవడంతో గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కొత్త పంచాయతీలకు గ్రామపంచాయతీ భవనాలకు నిధులు ఇస్తున్నప్పటికీ పాత గ్రామ పంచాయతీ



భవనాలను పట్టించుకోవడం లేదు. వెనిగండ్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ , మాజీ మండలసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పోలేడేవిడ్ ఆరోపించారు.పాత గ్రామ పంచాయతీ భవనాల పరిస్థితిని జిల్లా అధికారులు,మండలస్థాయి అధికారులు స్పందించి వెనిగండ్ల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేసి భవనం నిర్మాణానికి కృషి చేయాలని కోరుతున్నారు.

**సొంత భవనాలు నిర్మించాలి:**

గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించాలనేది ప్రతిపాదనలకే పరిమితమవుతోంది. పక్కా భవనాలు లేని పంచాయతీలకు మూడు విడతల్లో భవనాలు నిర్మించాలని ప్రభుత్వం భావించింది. వేయి లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10 లక్షలు, రెండు వేల లోపు జనాభా కలిగిన పంచాయతీలకు రూ.15లక్షలు, ఆపై జనాభా ఉన్న పంచాయతీలకు రూ.20లక్షలు భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే నిధుల మంజూరులో ఆలస్యం కావడం వల్ల పంచాయతీలకు సొంత భవన నిర్మాణాలు కలగానే మిగిలిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజల నుంచి డిమాండ్ వ్యక్తమవుతోంది.హా

# మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణ యుగం

### మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

### బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

కోదాడ టౌన్ , జూన్ 19 (ప్రజాజ్యోతి):
ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన దేశ ప్రజలందరికీ స్వర్ణ యుగమని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు.



బుధవారం రాత్రి కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీ పురం గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గాదారి పుల్లారావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ దిమ్మె జండాను ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సంకల్ప సభలో వారు పాల్గొని మాట్లాడారు. భాజపా ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజలందరికీ వివరించాలన్నారు. మోదీ ఎటువంటి అవినీతికి



ఆస్కారం లేకుండా పాలన సాగిస్తున్నారని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాదరి పుల్లారావు,కోదాడ మండల సంకల్ప సభ ఇంచార్జ్ నూనె సులోచన, బిజెపి సీనియర్ నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, మల్లెబోయిన వెంకటేష్ బాబు, ఓరుగంటి పురుషోత్తం, జల్లా జనార్దన్, యరగాని కళావతి, భూమా శ్రీనివాస్, యరగాని రాధాకృష్ణ, జాబిశెట్టి పూర్ణయ్య, బీముడు, రవికుమార్ యాదవ్, లింగారెడ్డి, రవి, కాషయ్య, బంగారయ్య శెట్టి కిరణ్ గ్రామంలోని బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

అనంతగిరి, జూన్,19(ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అనంతగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర, న్యాయ యాత్ర ల ద్వారా యావత్ దేశాన్ని ఏకతాటి పైకి తీసుకొచ్చి.. రాజ్యాంగాన్ని కాపాడటం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా



పోరాడుతున్న వీరుడు రాహుల్ గాంధీ అని దేశ సంపదను పేద ప్రజలకు పంచాలని అహర్నిశలు కృషి చేస్తున్న ఇందిరమ్మ వారసుడు శ్రీ రాహుల్ గాంధీ అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేగ కొండయ్య, అనంతగిరి మాజీ ఎంపిటిసి ఈదుల కృష్ణయ్య, పాలారం గ్రామ శాఖ మట్టపల్లి రామకోటయ్య గౌడ్, అనంతగిరి పిఏసిఎస్ డైరెక్టర్ బోడెపూడి సత్యనారాయణ, మట్టపల్లి నరేష్, ఎస్.కె రంజాన్, శ్రీను మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరువ్యాపరులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మున్సిపల్ అధికారులు

కోదాడ టౌన్, జూన్ 19 ( ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలో మండపం ఏరియాలో డబ్బాకొట్లు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు



చేసుకుంటూ గత యాభై సంవత్సరాలుగా అప్పటి గ్రామపంచాయతీకి ప్రస్తుతం మున్సిపాలిటీకీ పన్నులు చెల్లిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్న వారి డబ్బా కొట్టను తొలిగించాలని, లేని యెడల మేమే బలవంతంగా మీ డబ్బా కొట్లు తొలగిస్తామని మునిసిపాలిటీ భయభ్రాతులకు గురి చేయడం అన్యాయమని కోదాడ పట్టణ అఖిలపక్ష నాయకులు అన్నారు. గత నలభై యాభై ఏళ్ళుగా నిరుపేదలైన వారు డబ్బాకొట్లు ఏర్పాటు చేసుకొని బతుకుతుంటే వారిని అక్కడనుంచి వెళ్ళగొట్టాలని చూడటం వారి జీవనం మీద దెబ్బకొట్టడమేనన్నారు. ఒకవేళ మునిసిపాలిటీ వారు బలవంతముగా ఆ డబ్బా కొట్లను తొలగించాలని చూస్తే ఊరుకునేది లేదని, ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు తెలియజేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయముపై డబ్బాకొట్టు దుకాణం దారులు గౌరవ హైకోర్టును ఆశ్రయించగా వారి తరపున వీర్లాల ప్రవీణ్ కుమార్ లాయర్ హైకోర్టులో వాదనలు వినిపించగా గౌరవ హైకోర్టు సానుకూలంగా స్పందిస్తూ ఆ డబ్బా కొట్లను తొలగించరాదని ఆదేశాలు జారి చేసినట్టు వారు తెలియజేశారు. ఈ అఖిలపక్ష సమావేశంలో డబ్బాకొట్టు దుకాణం దారుల సంఘం అధ్యక్షుడు షేక్ నయీమ్, గౌరవ అధ్యక్షుడు, బిజెపి రాష్ట్ర నాయకుడు బొలిశెట్టి కృష్ణయ్య, సి.పి.ఐ. నాయకుడు మేకల శ్రీనివాసరావు, సి.పి.ఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ డి ముస్తఫా, కందరబోయిన వేలాద్రి, బిఆర్ఎస్ పార్టీ టౌన్ జనరల్ సెక్రెటరీ కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్ పలువురు డబ్బాకొట్టు దుకాణం దారులు షేక్ దస్తగిరి, నరహరి, కర్ల రాజు, సింహాచలం, రావూఫ్,సోమపంగు సైదులు, మౌలానా, సైదులు, మహమ్మద్, అబ్దుల్ రహీం, రాంబాబు, హుస్సేన్బీ, దస్తగిరి, లక్ష్మీ, కల్పన, స్రవంతి, గోపాలకృష్ణ, ముస్తఫా, ఆరిఫ్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నిడమానూరు, జూన్ 19(ప్రజాజ్యోతి):
ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నిడమానూరు మండలంలోని ముప్పారం గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో ముఖ్య అతిథి నిడమానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి



సత్యం హాజరై కేక్ కట్ చేసి ప్రజలందరు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. పీసీసీ డెలికేటెడ్ ముంగి శివ మారయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలంపల్లి మైసయ్య,శ్రీను,నరసింహా, వెంకట్ రమణ, సైదయ్య, ప్రసాద్,శ్రీను, గంగాధర్, రవి, మల్లప, పరమేష్, శంకర్,శ్రీను, పాపయ్య,శ్రీను, చిన్న లింగయ్య, యాదయ్య,శంకర్, యాదగిరి, అశోక్,సైదయ్య, జానయ్య, తదితరులు, పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలి!

మిర్యాలగూడ, జూన్ 19,(ప్రజాజ్యోతి):
మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలల బస్సులపై నిరంతరం ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలని, ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేసి చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం బిసి, ఎస్సీ, ఎస్టి సంఘాల నాయకులు ఎం వి ఐ (మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్) ఎల్. వీరాస్వామి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ లు మాట్లాడుతూమిర్యాలగూడలో కొన్ని స్కూల్ బస్సులు ఫిట్నెస్ కి అనుకూలంగా లేవని, అలాగే కాలం చెల్లిపోయిన బస్సులను వినియోగిస్తూ పిల్లల ప్రాణాలతో ప్రైవేట్ యాజమాన్యాలు చెలగాటమాడు తున్నాయన్నారు. అలాంటిబస్సులను తక్షణమే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. స్కూల్ బస్ ఫీజ్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తూ ఫిట్నెస్ లేని బస్సులను వినియోగిస్తున్నారని వారు ఆరోపించారు.60 సంవత్స రాలు పైబడి న వారిని డ్రైవర్లుగా కొనసాగించోద్దని వారు కోరారు. మద్యం తాగి బస్సులు నడిపే వారిపై, అనుమతించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకుడు తాళ్లపల్లి సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పరంగి సురేష్, లంబాడి హక్కుల పోరాట సమితి, జిల్లా నాయకుడు రవీందర్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్, లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.



# ఫెర్టిగేషన్ పైన అవగాహన..



**బాల్కొండ జూన్ 19 (ప్రజా జ్యోతి) :** రైతులు డ్రిప్ (ఫెర్టిగేషన్) ద్వారా ఎరువులు ఇవ్వడం వల్ల సగానికి పైగా ఎరువుల ఖర్చును తగ్గించుకోవచ్చు అని బాల్కొండ డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ తెలిపారు. గురువారం చిట్టాపూర్ గ్రామంలో కోడిపాటి అశోక్ అను రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రిప్ ద్వారా ఎరువులు ఎలా ఇవ్వాలో ఉద్యాన శాఖ వారు స్థానిక రైతులకి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ మాట్లాడుతూ రైతులు అధిక మొత్తంలో రసాయనిక ఎరువులు తోటలో వేయడం వల్ల భూమి కలుషితం అవ్వడమే కాకుండా మొక్కలకు సరిగ్గా ఎరువులు అందకుండా సాగు ఖర్చు కూడా ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫెర్టిగేషన్ ద్వారా పంటకు ఎరువులు అందించడం వల్ల పంటకు సరైన మోతాదులో ఎరువులు అందడమే కాకుండా సాగు ఖర్చు తగ్గి పంట బాగా రావడమే కాకుండా దిగుబడి ఎక్కువగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రిప్ కంపెనీ ప్రతినిధి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై అవగాహనా





**కమ్మర్ పల్లి జూన్ 19 ,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పాల్గొని వైద్య సిబ్బందికి అవగాహన కలిగించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు దోమల నియంత్రణ మలేరియా,డెంగ్యూ నిర్మూలన కార్యక్రమాలు ప్రతి మంగళవారము, శుక్రవారం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్, వైద్యాధికారి డాక్టర్ స్పందన, హెచ్ సి ఓ సత్యనారాయణ, సూపర్వైజర్ స్వరూప పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందించాలి

– కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి





**నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 19 :** ఇందిరమ్మ పథకం కింద ఇళ్లను నిర్మించుకుంటున్న లబ్దిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇసుక కొరత కారణంగా ఇళ్ల నిర్మాణాలలో జాప్యం జరుగుతోందనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని కలెక్టర్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాల్కొండ మండల కేంద్రంలో 41 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, లబ్ధిదారులు అందరు ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో, లబ్దిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఇళ్ల నిర్మాణాలకు ముందుకు వచ్చే వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఆర్డీఓ దృష్టికి తేవాలని సూచించారు. ఏకధాటి వర్షాలు కురిస్తే వాగులు, నదులలో వరద జలాలు చేరుకొని ఇసుక లభించే పరిస్థితి ఉండదని, దీనిని దృష్టిలో పెట్టుకుని సరిపడా ఇసుక నిల్వలను ఇందిరమ్మ లబ్ధిదారులు సమకూర్చుకునేలా చూడాలన్నారు. లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎంపీడీఓ విజయ్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## డిపార్ట్మెంటల్ టెస్ట్ మే – 2025 అండర్ సెక్షన్
## 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు: పోలీస్ కమిషనర్ వెల్లడి



**నిజామాబాద్ క్రైం, ప్రజాజ్యోతి, జూన్ 19 :** టీజీపిఏసీ ఎగ్జామినేషన్ డిపార్ట్మెంటల్ టెస్ట్ మే – 2025 ప్రవేశం కోసం జిల్లా లోని నిజామాబాదు డివిజన్ లోని పరీక్ష కేంద్రా%శీ% వద్ద జూన్ 20 నుంచి 24 వరకు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు షిఫ్ట్ 1 అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు షిఫ్ట్ 2 పరీక్షలు ఏర్పాటు చేశారు. ఏ వి ఎంటర్ ప్రైజెస్, మున్నూరు కాపు సంఘము, అర్సపల్లి బై పాస్ రోడ్డు , నిజామాబాదు లో పరీక్షా కేంద్రా%శీ% వద్ద ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య నిషేధిత ఆదేశాలు జారీ చేసారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎక్కడ ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ముందస్తు గా నిరోధించాలనే ఉద్దేశ్యంతో నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య అండర్ సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుంది అని తెలియచేసారు.

**అండర్ సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్..**

ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్ష కేంద్రాల వద్ద గుమి కూడరాదు. నిషేదిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరుగవద్దు. పరీక్షా కేంద్రా%శీ% పరిసర ప్రాంతాలలోని అన్ని జిరాక్స్ సెంటర్‌లను జూన్ 20 నుంచి జూన్ 24 వరకు (ఉదయం 08.00 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు) మూసివేయాలని సీపీ తెలిపారు.

# ఆ కాలనీలో రింగు తీంపుతున్న రింగ్ మాస్టర్ ఎవరు.?

- సర్వే నంబర్,202 శిఖం భూమి కబ్జా...అయినట్టే నా
- ఆరు గంటల ప్రభుత్వ భూమి కలుపు కొని కట్టడాలు
- దాదాపు 1440, గజాల
- చెరువు భూమిలో ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్
- అక్కడ గజం విలువ 20.000వేల పై మాటే
- ప్రభుత్వ స్థలం ఒక ఎకరం ఏడు గంటలు ఉందా?






**ఆర్మూర్, జూన్ 19 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటర్మూర్ లో గల చెరువు దగ్గర స్థలం సర్వేనెంబర్ 202 లో ఒక ఎకరం ఏడు గంటల భూమి ఉందని గత రెవెన్యూ అధికారులు అక్కడ సర్వే చేసి హద్దులు గుర్తించి బోర్డులను ఏర్పాటు చేశారు.అయితే ఎమ్మార్వోలు మారిపోగానే ప్రభుత్వ స్థలాన్ని చదును చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టారు.పట్టా సర్వే నెంబర్ లపై పర్మిషన్లు తీసుకుని ప్రభుత్వ భూమీ లో కాలు పెట్టారు. అక్కడ ఆ స్థలంలో ఏర్పాటు చేసిన బోర్డులను సైతం పెకిలించేశారు.ఎవరికి అనుమానం రాకుండా ఒకేసారి 24 పర్మిషన్లు మున్సిపల్ నుండి తీసుకున్నాం మాకేంటి భయం దర్జాగా ఇండ్ల నిర్మాణం చేపట్టారు. జెసిబి లు ప్రోకలైన్లు రిగ్గు బండ్లు ఒకే దఫా పనులు జరిగేసరికి కాలనీవాసులకు అనుమానం కలిగింది తీరావెళ్లిచూసేసరికి అక్కడ ఇది ప్రభుత్వ స్థలం అని ఉన్న బోర్డు కనిపించకపోయేసరికి అంత అవాక్కయ్యారు.అప్పుడు అసలువిషయం బయటకొచ్చింది

**ప్రభుత్వ స్థలం గుర్తించి బోర్డు పెడతారా రాజా?**

ఇక్కడ రెవెన్యూ మున్సిపల్ శాఖల సమన్వయం ఎంతో అవసరం ఇరిగేషన్ స్థలాన్ని ఏవిధంగా అయితే రక్షించారో అదే పట్టుదలతో పకడ్బందీగా సిబ్బందితో వెళ్లి అక్కడ సర్వే చేసి స్వాధీన పరుచుకోవాలి ప్రభుత్వ స్థలంలో గనుక కట్టడం జరిగితే భూ కబ్జాచట్టం1982 యాక్ట్12 ప్రకారం కబ్జా చేసిన వ్యక్తులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవచ్చు అలాగే ఒకే దగ్గర ఒకే దఫా రిగ్గులు వేయడంలో వాల్టా చట్టానికి విరుద్ధం వీటి పైన రెవెన్యూ మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టి ప్రభుత్వ స్థలంలో కట్టిన కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థానికులు కాలనీవాసులు కోరుతున్నారు.

# భూ భారతి"లో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం

– శ్రద్ధగా శిక్షణ పొంది రైతులకు న్యాయం చేయండి – లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ తరగతులను తనిఖీ చేసిన కలెక్టర్







**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 19 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల కోసం ఎంపికైన అభ్యర్థులకు అందిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన వారిచే అందిస్తున్న సర్వే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులకు హితవు పలికారు. మానవ జీవితంలో ప్రతి ఒక్కరికీ భూములకు సంబంధించిన అంశం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎలాంటి గట్టు తగాదాలు లేకుండా ఉండేందుకు గాను, హద్దులను పక్కాగా నిర్ధారిస్తూ సర్వే మ్యాప్ లను పాస్ బుక్కులలో పొందుపర్చాలని నిర్ణయించిందని అన్నారు. ప్రభుత్వ సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించి శిక్షణ ఇప్పిస్తోందని తెలిపారు. భూముల క్రయవిక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. లైసెన్సుడ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జత చేయడం జరుగుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే, మ్యాప్ రీడింగ్ వంటి వాటిలో అందిస్తున్న శిక్షణను చక్కగా నేర్చుకుంటే మంచి ఆదాయ వనరుతో పాటు చక్కటి గుర్తింపు పొందవచ్చని సూచించారు. భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్సుడ్ సర్వేయర్లు చక్కగా సేవలందిస్తే, అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని, తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు లోను కాకుండా బాధ్యతలు నిర్వర్తించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన ఎంతో ముఖ్యమని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జూలై 28, 29 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో నిర్ణీత మార్కులతో ఉత్తీర్ణులు అయిన వారికి లైసెన్సుడ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, సిబ్బంది ఉన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు

– జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి – మెండోరా తహసీల్ కార్యాలయం సందర్శన





**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 19 :** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని కలెక్టర్ టి . వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. జక్రాన్పల్లి మండలం కేష్పల్లి లో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు హితవు పలికారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు.

**మెండోరా తహసీల్ కార్యాలయం సందర్శన**

అనంతరం కలెక్టర్ మెండోరా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలోని ఎనిమిది గ్రామాలలో రెవెన్యూ సదస్సుల ద్వారా సేకరించిన దరఖాస్తులను పరిష్కరిస్తున్న తీరును కలెక్టర్ అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు అందించే అవకాశం లభించని వారి నుంచి కూడా భూ సమస్యలపై దరఖాస్తులు తీసుకోవాలని, అన్ని అర్జీలు పరిష్కరించిన మీదట భూ సంబంధిత సమస్యలు మళ్లీ తెర పైకి రాకూడదని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్లు కిరణ్మయి, సంతోష్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు మొదటి మెట్టు అంగన్వాడి



**ఏర్గట్ల జూన్19 (ప్రజాజ్యోతి) :** మన ఊరు – మనబడి అంగన్వాడీ బాట' కార్యక్రమంలో భాగంగా మండల అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సరస్వతి ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారులకు అందజేస్తున్న పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్య, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు గురించి తల్లి దండ్రులకు వివరించారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ సౌమ్య, అంగన్వాడీ టీచర్ శారద విద్యార్థుల తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాదుల పట్ల అవగాహన



**కమ్మర్ పల్లి జూన్ 19,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా హాస్టల్ సందర్శించి కీటక జనిత వ్యాధులు, సీజనల్ వ్యాధులు, స్టాప్ డయేరియా గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ %సతీ%.నరసింస్వామి తెలిపారు. విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి హెల్త్ ఎడ్యుకేషన్ కూడా చేయడం జరిగిందనారు.ఈ కార్యక్రమం లో %ఎష్ట్రశీ% రమణ, మారుతి. సూపర్ వైజర్ స్వరూప,కృష్ణవేణి. ఆశ కార్యకర్తలు. విద్యార్థులు పాల్గొన్నారు.

## బారికేడ్లను అందజేసిన మోక్ష్ డ్రెస్ యాజమాన్యం




**నిజామాబాద్ క్రైం, ప్రజాజ్యోతి, జూన్ 19 :** మోక్ష్ డ్రెస్సెస్ యజమాని ప్రవీణ్ ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ, ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆర్ ఐ వినోద్, శేఖర్, ఎసై రాహుమతుల్లా , ఆర్ ఎస్సై చంద్రశేఖర్ సిబ్బంది కి 20 ట్రాఫిక్ బారికేడ్లను అందజేసారు. ఈ సందర్భముగా ఏసిపి మాట్లాడుతూ ఈ బారికేడ్లను నిజామాబాద్ నగరములో ట్రాఫిక్ ను నియంత్రిం చడానికి, బందోబస్తులకు రోడ్ పైన ఇతర అవసముల కొరకు ఉపయో గిస్తామని చెప్పారు. ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మిగతా హాస్పిటల్స్ యాజమాన్యం, వ్యాపార యజమానులు ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు. భారీ కేడ్లను అందజేసిన మోక్ష ఫ్యాషన్ యజమాని ప్రవీణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గజ్వేల్లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- పండ్లు పంపిణీ అన్నదాన కార్యక్రమం**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు**





**గజ్వేల్ ప్రజా జ్యోతి జూన్ 19:** గురువారం గజ్వేల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గజ్వేల్ పట్టణంలోని కేసరి హనుమన్ దేవాలయంలో పూజలు నిర్వహించి కేకు కట్ చేసి. అన్న ప్రసాద వితరణ చేసి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ అన్ని అసమానతలతో పోరాడటం రాహుల్ గాంధీ వ్యక్తిత్వం అన్నారు బడుగు బలహీన అణగారిన వర్గాల పక్షాల నిలబడాలన్నది రాహుల్ గాంధీ దృక్పథం త్యాగం వారసత్వం పోరాటమే ఆయన తత్వం అన్నారు. రేపటి భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ మరియు నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా ఈ రెండు సంస్థల విధివిధానాలు మరియు వ్యూహాలను రూపొందించడంలో రాహుల్ గాంధీ ముఖ్య పాత్ర పోషించారని. 2004 మరియు 2009 రెండు పర్యాయాలు ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కిందన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశవ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జూడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి అన్నారు భారతదేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసి కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి దానికి అండగా నిలుస్తున్న ఏకైక వ్యక్తి యువ కిశోరుడు భవి భారత ప్రధాని రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశంలో విద్య ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు శ్రమించి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తేవాలని అన్నారు గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జయాల వేణుగోపాల్, తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి, భూమ్ రెడ్డి హనుమంతరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, రాజలింగం గౌడ్ ,శాంతం స్వామి బుచ్చిరెడ్డి, నాయకులు నాయకం శ్రీనివాస్ మంగలి యాదగిరి, మంగలి స్వామి, కుమ్మరి నందన్, నవీన్ గౌడ్, ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కృష్ణాపూర్ నాయకులు నాయిని శ్రీనివాస్ అరికెల స్వామి, నిమ్మరాజు రవి, నాయిని నరసింహులు, సందనమైన అశోక్, నాయిని వెంకటేష్ ,బానోతు నరేందర్ నాయక్ బానోతు రాజు నాయక్, నాయిని లింగం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భూ భారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం

**- సీనియర్ నాయకులు దార సత్యనారాయణ**



**రాయపోల్ జూన్ 19 ప్రజా జ్యోతి.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దార సత్య నారాయణ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూగతంలో ధరణి పోర్టల్ ద్వారా రైతులకు అనేక ఇబ్బందులు ఉండేవని. ప్రస్తుతం భూభారతి ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రవేశపెట్టడం ద్వారా సంవత్సరాల తరబడి రైతులు సాగులో ఉన్న భూమికి పట్టాలు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని. వారందరికీ పరిష్కారం భూభారతి. ఆర్ ఓ ఆర్ చట్టం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని మల్లేశం పల్లి గ్రామంలో నేడు రెవిన్యూ అధికారులతో భూభారతి గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగిందని. గ్రామంలో నెలకొన్న సంవత్సరాల తరబడి భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు. జిల్లా అధికారులు. ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని భూభారతి గ్రామసభను జయప్రదం చేయాలని ఉమ్మడి మండల సీనియర్ నాయకులు దార సత్యనారాయణ పిలుపునిచ్చారు.

## సాయి సూర్య వెంచర్ నుంచి పంచాయతీకి 10 శాతం భూమి కేటాయించాలి

- ఓపెన్ ఎంక్వయిరీలో తాసిల్దార్‌కు వినతులు

- ఈనెల 24వ తేదీ వరకు వాయిదా వేసిన తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి



**మనోహరాబాద్, జూన్ 19 ( ప్రజా జ్యోతి )** సాయి సూర్య వెంచర్ లో 10% గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలం కబ్జాకు గురైయిన సంఘటన మెదక్ జిల్లా మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళకల్ లో చోటు చేసుకోవడంతో గ్రామంలోని పలువురు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ మండల సంబంధిత డీఎల్పిఓ ఎమ్మార్వో లకు ఆదేశాలను జారీ చేశారు, ఇందులో భాగంగా కాళ్ళకాల్ గ్రామ పంచాయతీలో బుధవారం డి ఎల్ పి ఓ, ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పార్టీలకతీతంగా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని అసంతృప్తిని వ్యక్తం చేశారు.పూర్తి వివరాలను ప్రజల సమక్షంలో బహిర్గతంగా చర్చించుకొని ఎక్కడ లోపాలు ఏర్పడ్డాయో తక్షణమే వాటిని సరిచేసి కోల్పోయిన ఆ 10 శాతం భూమిని తిరిగి స్వాధీన పరచుకోవాలని గ్రామ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారు జరిగిన లోపాలను తక్షణమే సరి చేయాలని లేని పక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సెక్రటరీకి సూచించారు. ఇందులో జగ్గం ప్రభాకర్ గౌడ్ గురు స్వామి, అచ్చగోని ప్రభాకర్, మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్, వెంకటేశం, మాజీ వార్డు సభ్యులు, పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## జోగిపేటలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**అందోలు, జూన్19, (ప్రజాజ్యోతి):** గురువారం జోగిపేట పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో రాహుల్ గాంధీ 55వ జన్మదినం పురస్కరించుకొని రాహుల్ గాంధీ చిత్రపటం ముందు కేక్ కట్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు మాట్లాడుతూ ఏఐసిసి మాజీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ దేశంలోని అన్ని కులాలు మతాలు కలిసికట్టుగా వుంటూ అన్ని ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవాలని ఆశించే వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. నవ భారత నిర్మాణానికి యువత కీలకం అంటూ యువకులను రాజకీయాల్లో రాణించేలా ప్రోత్సాహిస్తూ కాంగ్రెస్ పార్టీ పురోగతికి అహరహం తపిస్తున్న యువనేత బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భముగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకూ పాదయాత్ర చేస్తూ దేశములోని అన్ని ప్రాంతాలలో పర్యటించి అన్ని వర్గాల వారి సమస్యలు తెలుసుకున్నారు. భవిష్యత్తులో తప్పకుండా రాహుల్ గాంధీ భారతదేశ ప్రధాని అవుతారు అని జోస్యం తెలిపారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, మాజీ కౌన్సిలర్ పట్లోల్ల ప్రవీణ్, రంగ సురేష్, కోరబోయిన నాగరాజ్,గొల్ల శరత్ బాబు, పిట్ల లక్ష్మణ్, దుర్గేశ్, చందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు చిట్యాల మధు, యాదయ్య, ఖలేద్, కాంగ్రెస్ నాయకులు కోశికే రాజశేఖర్, చింతకుంట శివ, ఆకుల నందు, బేగరి అనిల్, గోహేర్, అబ్బాస్ అలీ, చోటు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- పొద్దు తిరుగుడు దాన్యం డబ్బులు చెల్లించాలని రైతుల ఆందోళన - సొసైటీ చైర్మన్ హరికృష్ణా రెడ్డి**





**తొగుట జూన్ 19( ప్రజా జ్యోతి) :** పొద్దు తిరుగుడు ధాన్యం అమ్మి 75 రోజులు గడుస్తున్నా డబ్బులు చెల్లించకపోవడంతో నిరసిస్తూ రైతులు తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ ముందు ఆందోళన నిర్వహించారు. డబ్బులు చెల్లించే తహతు లేనప్పుడు ఎందుకు కొనుగోలు చేశారని, పంట పెట్టుబడులు కోసం కష్టాల పాలవుతున్నామని, డబ్బులు చెల్లించకుంటే పురుగు మందే శరణ్యమని పేర్కొన్నారు. రైతుల ఆందోళన కు బి ఆర్ ఎస్ నాయకులు సంఘీభావం ప్రకటించి పాల్గొన్నారు..రైతులను ఆదుకోవడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తొగుట సొసైటీ చైర్మన్ కె హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. పొద్దు తిరుగుడు ధాన్యం సెంటర్ ఏర్పాటు చేయడం నుండి మొదలు కొని, ధాన్యం కొనుగోలు కార్యక్రమం వరకు ప్రహాసనంగా మారిందన్నారు. తొగుట సెంటర్ పరిధిలో 400 మంది రైతులకు గానూ రూ. 3కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు.. బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో మార్పు అంటే రైతులు ధాన్యం అమ్మి డబ్బుల కోసం రోడ్డుమీదికి రావాల్సిన దుస్థితి నెలకొందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. రైతును రాజుగా చేస్తామని రోడ్డుమీదికి తెస్తున్నారన్నారు. రైతు భరోసా, రుణమాఫీ అసంపూర్తిగా ఉందన్నారు. ఎన్నికలు రాగానే సీఎం రేవంత్ రెడ్డి కి రైతులు యాదికి వొస్తున్నారని, నాడు ఎంపీ ఎన్నికల్లో రుణమాఫీ, నేడు పంచాయతీ ఎన్నికల సందర్భంగా రైతు భరోసా ఇస్తున్నారని పేర్కొన్నారు. రైతుల ఆందోళనను పోలీసులు సర్ది చెప్పి విరమింపజేశారు. కార్యక్రమం లో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, నాయకులు మంగ నర్సింలు, పబ్బతి వెంకట్ రెడ్డి, బాగిరెడ్డి, మంగ యాదగిరి, తగరం అశోక్, బండారు స్వామి గౌడ్, పిట్ల వెంకటయ్య, సుతారి రాములు, కత్తుల రమేష్, కల్లెపు నరేష్, బీజేవైఎమ్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణే లక్ష్యం - కోహెడలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**- హుస్నాబాద్ ఏసీపీ సదానందం**





**కోహెడ, జూన్ 19 (ప్రజా జ్యోతి):** ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకుని, భద్రతాపరమైన అవగాహన కల్పించడమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం (కార్డన్ %డ% సెర్చ్) ప్రధాన ఉద్దేశమని హుస్నాబాద్ ఏసీపీ సదానందం అన్నారు. పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం కోహెడ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు నివాసం ఉంటే వారికి సంబంధించిన సమాచారం ప్రజల ద్వారా లభించగలదు. కొత్త వ్యక్తులు గాని, నేరస్తులు తెలిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.అలాగే, గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా గుట్కా అమ్మకాలు కనిపిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల రక్షణకు చట్టాలు మరింత బలంగా అమలవుతున్నాయని, వాటిపై ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు.

**వాహన తనిఖీల్లో మూడవ దృక్కోణం:** ఈ కార్యక్రమంలో పత్రాలులేని 47 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. వీటికి సంబంధించిన ఆర్‌సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ చూపించిన పక్షంలో తిరిగి పొందవచ్చని వెల్లడించారు. హెల్మెట్ తప్పనిసరి అని, అది భారంగా కాకుండా భద్రతగా భావించాలని యువతకు సూచించారు.

**సైబర్ భద్రతపై ముఖ్య అవగాహన:** గుర్తుతెలియని ఫోన్ కాల్స్, ఓటిపి, బ్యాంకింగ్ వివరాలు ఇతరులకు చెప్పరాదు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకండి. ఏదైనా సైబర్ నేరం జరిగినపుడు www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలి. లేదా టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించండి,అని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, హుస్నాబాద్ ఎస్ఐ మహేష్, అక్కన్నపేట ఎస్ఐ విజయభాస్కర్ తదితర పోలీసులు పాల్గొన్నారు.

## సైబర్ కేటుగాళ్ళతో జర భద్రం

**- సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోండి**

**- డీఎస్పీ కార్యాలయంలో సైబర్ క్రైమ్ పోస్టర్ ఆవిష్కరణ - తూప్రాన్ డీఎస్పి నరేందర్ గౌడ్**




**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 19** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు. గురువారం తుప్రాన్ డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ రంగాకృష్ణ, ఎస్ఐ శివానందం లు కలిసి సైబర్ క్రైమ్ సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, ఎవరైనా ఇలాంటి మోసాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమతంగా ఉండి, వారి వ్యక్తిగత వివరాలను, బ్యాంక్ అకౌంట్, పిన్ నంబర్, ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే వంటి ఆన్‌లైన్ ట్రాన్సక్షన్స్ సంబంధించిన పిన్ నంబర్, వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు.పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.సైబర్ నేరాల బారిన పడి మోసపోతున్న వారి సంఖ్య అంతకంతకు పెరుగుతోందని, అధికలాభాలు, ఓటీపీ, ఏపీకే ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ ఇలా రకరకాలుగా నేరాలకు పాల్పడుతున్నారని, మోస పోకుండా జాగ్రత్త పడటంతో పాటు పొరపాటు జరిగిన గంటలోపు ఫిర్యాదు చేస్తే పోయిన సొమ్ము వెనక్కి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ఈ క్రమంలో సైబర్ నేరగాళ్ల బారిన పడ్డామని గుర్తించిన వెంటనే 1930 నంబరుకు ఫిర్యాదు చేస్తే పోయిన డబ్బు వెనక్కి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, నేరగాళ్లు వినియోగించిన బ్యాంకు ఖాతాలను గుర్తించి వాటిలో లావాదేవీలను నిలిపివేయడానికి వీలవుతుందని, బ్యాంకు ఖాతాల నుంచి మరో ఖాతాకు జరిగే లావాదేవీలను బ్యాంకులు అమోదించడానికి గంట వ్యవధి ఉంటుందన్నారు. నేరగాళ్లు డబ్బును మళ్ళించినా, వాటిని నగదుగా మార్చుకున్నా తిరిగి రాబట్టడానికి తొలి గంటలో ఫిర్యాదు చేయడం ఉత్తమ మార్గమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఇటీవల సైబర్‌నేరాలు అధిక మయ్యాయని, వాటిని అరికట్టేందుకు ప్రజలు సహకరించాలన్నారు.

## ఆక్రమించిన చెరువు స్థలాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్‌ను కలిసిన మార్డి రైతులు

**కల్హే ర్. 19.జూన్. ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని మార్డి గ్రామానికి చెందిన పెద్ద చెరువు శిఖం భూమిలో ఆక్రమణకు గురి అయిందని జిల్లా కలెక్టర్. పి.ప్రావిణ్య కలిసి అక్రమనకు గురి అయిన పెద్ద చెరువు నుంచి విముక్తి కలిగించాలని మార్డి గ్రామానికి చెందిన రైతుల బృందం వినతి పత్రం సమర్పించడం జరిగింది. వర్షాకాలం యొక్క నీటి నిలువ శాతం తగ్గుతుంది ఆక్రమించిన వాళ్లు మట్టి దిబ్బలు బోసి ఎత్తుగా చేయడం వలన నీరు నిలబడడం లేదు. ఆక్రమించిన మొత్తం దాదాపు 45 ఎకరంలపై ఉంటుందని మార్డి గ్రామ రైతు బృందం ఆవేదన వెలిబుచ్చారు. మరియు ఆర్డిఓ.ఎమ్మార్వో.. సంగారెడ్డి జిల్లా కేంద్రంకీ చెందిన సర్వేల ఆధ్వర్యంలో శిఖము భూమి యొక్క సర్వే నిర్వహించడం జరిగింది కానీ హద్దులు నిర్వహించడం అక్రమించిన వారికి హద్దులపై గుర్తులు వేయడం వంటివి నామ మాత్రముగా సర్వే చేసి వెళ్లడం తప్ప చేసింది ఏమీ లేదని రైతులను మొరపెట్టుకుంటున్నారు. కనీసం ఈసారైనా నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్.. మార్డి గ్రామ పెద్ద చెరువుకు కబ్జాదారుల నుంచి విముక్తి కలిగించారని కోరుచున్నారు



## ఇప్పలగూడెంలో భూ భారతి రెవెన్యూ సదస్సు



**మర్కూక్ జూన్ 19(ప్రజాజ్యోతీ)** మర్కుకు మండలం ఇప్పలగూడెం గ్రామంలో గురువారం భూభారతి సదస్సు నిర్వహించారు తాసిల్దార్ ప్రవీణ్ రెడ్డి రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి సదస్సులో సాదా బైనమా ఆన్లైన్ పేర్ల నమోదులో తప్పిదాలు తదితర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను రైతుల నుంచి తీసుకోవడం జరుగుతుందన్నారు సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు ఈనెల 20 వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి మాజీ సర్పంచ్ ప్రసన్న సుధాకర్ రెడ్డి మంద నాగిరెడ్డి సోక్కుల బాల్ రెడ్డి మంద రాంరెడ్డి సోక్కుల హన్మంతా రెడ్డి జిలుకరా రాజు మంద ముత్యం రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆట ఆడుతున్న మహిళలు

**- వానాలు కురువాలని బతుకమ్మ ఆట**





**రాయపోల్ జూన్19 ప్రజా జ్యోతి** వర్షాలు కురువాలని కోరుతూ రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆట ఆడారు.గురువారం కొత్తపల్లి గ్రామ పంచాయితీ వద్ద నీళ్ల బిందెను మధ్యలో పెట్టుకొని మహిళలు వర్షాలు పడాలని పాటలు పాడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆట ఆడారు. ఈ సందర్భంగా మహిళలు మట్లాడుతూ రైతుల పొలాలలో వెసుకున్న పంటలు ఎండిపోతున్నాయని, మరికొందరి రైతుల పంటలు వర్షాలు లేక సరిగ్గా మొలకెత్తలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మృగశిర కర్త ముగింపు దశకు వచ్చిన ఇంక వర్షాలు కురవడంలేదని, వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురుపించాలని వారు వేడుకున్నారు.

### టీజీఐఐసి కమిషనర్ వీరాస్వామి వివరణ

పట్టపగలే చిత్తరమ్మ గుట్ట నుంచి రాళ్లు రప్పలతో కూడిన మట్టిని అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారని ప్రజా జ్యోతి వివరణ కోరగా. గుట్టతో కూడి ఉండటంతో ఆ స్థలం అమ్ముడు పోతలేదని టీజీఐసీ వారే పరిశ్రమలకు రాళ్లు రప్పలతో కూడిన మట్టిని అమ్మడం జరిగిందని టీజీఐసీ కమిషనర్ తెలిపారు. ఆ యొక్క భూమి అమ్ముడు పోకపోతే ఎలా మీరు ప్రభుత్వ డబ్బులు పెట్టి క్లీన్ చేయాలి తప్ప ఇలా రాలురప్పలతో కూడిన మట్టిని అమ్మ కూడా దాని ప్రజా జ్యోతి అడగగా. ఆ యొక్క భూమి అమ్ముడు పోకపోతే ఎలా మీరు ప్రభుత్వ డబ్బులు పెట్టి క్లీన్ చేయాలి తప్ప ఇలా రాలురప్పలతో కూడిన మట్టిని అమ్మ కూడా దాని ప్రజా జ్యోతి అడగగా. ఏమి రాసుకుంటావో రాసుకో అంటూ బెదిరింపులకు దిగాడు. టి జి ఐ ఎస్ సి కమిషనర్ వీరస్వామి పై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనోహరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రేపు భూ భారతి - రెవెన్యూ సదస్సు



**పరిగి, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల రెవెన్యూ గ్రామ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 20 శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) దగ్గర భూ భారతి- రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తునట్లు పరిగి మండల తహ శీల్దార్ ఆనంద్ రావు తెలిపారు. ఈ సదస్సులో రెవెన్యూ అధికారులు భూ సమస్యల పరిష్కారానికి నూతన భూ భారతి చట్టం(ఆర్ఓఆర్) - 2025 ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, కావున ఇట్టి భూ భారతి రెవెన్యూ సదస్సులలో పరిగి రెవిన్యూ గ్రామం రైతులు, ప్రజలు పాల్గొని తమ భూమి సమస్యలు పరిష్కరించు కోగలరని కోరారు. అదేవిధంగా ధరఖాస్తు చేయు రైతులు పాత పాస్ పుస్తకం జిరాక్స్, కొత్త పాస్ పుస్తకం, రిజిస్టర్ దస్తావేజులు, ఆధార్ జిరాక్స్ అలాగే సంబంధిత డాక్యుమెంట్ ల జిరాక్స్ లు జతచేయాలని తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**పరిగి, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పరిగి పట్టణంలోని 8వ వార్డు మున్నూరు వాడలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అడుగుజాడల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కృషితో పేద మహిళ అయినటువంటి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు సమీనా బేగం కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి పట్టాలను స్థానిక నాయకులు అందజేసి నూతన ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, మాజీ కౌన్సిలర్ మల్లేష్, కాంగ్రెస్ నాయకులు పాలాద్రి శ్రీనివాస్ గుప్తా, సర్వర్, రాజా పుల్లారెడ్డి, ఆనం ఆంజనేయులు, తౌరియా నాయక్, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**పరిగి, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పరిగి పట్టణంలోని 8వ వార్డు మున్నూరు వాడలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అడుగుజాడల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కృషితో పేద మహిళ అయినటువంటి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు సమీనా బేగం కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి పట్టాలను స్థానిక నాయకులు అందజేసి నూతన ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, మాజీ కౌన్సిలర్ మల్లేష్, కాంగ్రెస్ నాయకులు పాలాద్రి శ్రీనివాస్ గుప్తా, సర్వర్, రాజా పుల్లారెడ్డి, ఆనం ఆంజనేయులు, తౌరియా నాయక్, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును పట్టణ రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- అన్ని అర్జీలకు పరిష్కారం ఉంటుంది - తాండూర్ తాసిల్దార్ తారా సింగ్**



**తాండూరు జూన్ 19 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంతో రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తాండూరు తహశీల్దార్ తారాసింగ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పట్టణ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం రోజు తాండూరు పట్టణంలోని సాయిపూర్,మల్ రెడ్డి పల్లి గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ సదస్సును తాండూరు ఎంపీడీవో పాత కార్యాలయం ముందు ఏర్పాటు చేశామని చెప్పారు.ఇట్టి సదస్సు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పర్వతాపూర్ ఉపాధ్యాయుడికి డాక్టరేట్

**- పిఆర్టియు ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**తాండూర్ జూన్ 19 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం పర్వతాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎండీ ఉస్మాన్ కు సమాజశాస్త్ర విభాగంలో డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. ప్రొఫెసర్ రామ్ షఫర్డ్ బీనవేణి పర్యవేక్షణలో పర్సన్ విత్ డిజెబిలిటి, పర్సనల్ ట్రేడ్స్, ఎమోషనల్ ఇంటలిజెన్స్, అండ్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ అనే అంశాలపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ అవార్డును ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఉస్మాన్‌కు అవార్డు రావడం అభినందనీయమని పిఆర్టియు సంఘం ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తపరిచారు. గురువారం రోజు తాండూరు మండల పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో డాక్టరేట్ అందుకున్న ఉపాధ్యాయుడు ఉస్మాన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉస్మాన్ కు ఎంతటి గౌరవప్రదమైన డాక్టరేట్ అవార్డు రావడం చాలా సంతోషకరమని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు జొన్నల వినోద్, సీనియర్ ఉపాధ్యాయులు మృత్యుంజయ స్వామి, నాగప్ప,జైపాల్ రెడ్డి, రవీందర్, అనిల్, భాను, వీరేషం, బాలు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ శాంతూ, నర్సింగ్, నరేందర్, మల్లికర్జున్ తదితరులు ఉన్నారు.

# దళితులను ఇబ్బందులకు గురిచేసిన అధికారులు పట్టించుకోవడం లేదు

**- దళితుడి పెళ్లి వేడుకను అడ్డుకుని అవమానించడం - ఎరుకల కుటుంబంపై దౌర్జన్యం చేసిన పట్టించు కోరా**
**- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు ఫిర్యాదు చేసిన ప్రజాసంఘాలు**



**తాండూర్ జూన్ 19 ప్రజాజ్యోతి :** దళితులను ఇబ్బందులకు గురి చేసిన ఇక్కడి పోలీసు అధికారులు కానీ, ఉన్నతాధికారులు కాని పట్టించుకోవడం లేదని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసిన సిఐటియు, కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ మండలం బెల్కటూర్ కు చెందిన దళిత యువకుడి వివాహం అనంతరం భరత్ నిర్వహిస్తే అడ్డుకున్న వ్యక్తులపై ఏమాత్రం చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే చెన్ గేష్ పూర్ గ్రామానికి చెందిన ఎరుకల కుటుంబంపై దాడి చేసిన పోలీసులు కానీ ఉన్నతాధికారులు కానీ పట్టించుకోలేదన్నారు. ఉన్నత చదువులు చదువుకొని వివాహం తదుపరి దళితుడు గ్రామంలో భరత్ నిర్వహిస్తే చేయొద్దని అడ్డుకొని కులం పేరుతో దూషించి దౌర్జన్యానికి పాల్పడిన ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని అగ్రకుల పెత్తందారులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ నెల రోజులు కావోస్తున్న కూడ అట్టి వ్యక్తులను అరెస్టు చేయడంలో తాండూరు డిఎస్పి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్సీ ఎస్టీ కమిషన్ ముందు విన్నవించామని చెప్పారు. ఇప్పటికైనా తాండూర్, డిఎస్పి స్పందించి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ డిమాండ్ డిమాండ్ చేశారు. స్పందించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు ,జిల్లా ఎస్పీ, తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి తో ఫోన్లో మాట్లాడారని చెప్పారు. ఈ కార్యక్రమం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు యం నర్సింలు కృష్ణ,బలరాం, నరేష్, కేవీపీఎస్ జిల్లా నాయకులు ఎడ్ల సురేష్, గోపాల్, రమాకాంత్, బ్యాగరి మొగులప్ప,బక్కని రాజు, బాధితులు నవీన్, అశోక్, బస్వరాజు, రవికుమార్, తదితరులు ఉన్నారు.

# సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవు

**అధికారులను హెచ్చరించిన ఎస్సీ, ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 19(ప్రజాజ్యోతి) :** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా ఎస్సీ వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై వివిధ శాఖల అధికారులతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కిని వెంకటయ్య సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన వాటాలకు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు. దీర్ఘకాలంగా పేరుకుపోయిన ఎస్సీ ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. మూఢనమ్మకాలు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై అదేవిధంగా చట్టాలు అందరికీ సమానమనే విషయాన్ని అందరిలో అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా కఠోర దీక్షతో పనిచేయాలని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లాలోని ఎస్సీ ఎస్టీ కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కదోవ పట్టకుండా శ్రద్ధగా పని చేయాలని అధికారులకు ఆయన సూచించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు , రాజీవ్ యువ వికాస్ లలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీలకు అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు లక్ష్మీనారాయణ, శంకర్, రాంబాబు నాయక్ లకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మెమొంటోలు అందజేసి సత్కరించారు. ముందుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కొత్తగడి రెసిడెన్సియల్ బాలికల పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఏవైనా సస్యాలున్నాయా అని ఆయన ఆరా తీశారు. వంట గది, స్టోర్ రూమ్ ను పరిశీలించి భోజన సదుపాయాల పై ప్రిన్సిపాల్ సాయిలత, డీఎస్సీడిఓ కమలాకర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, డివిఎంసి సభ్యులు పెండ్యాల అనంతయ్య, గోవింద్ నాయక్, దస్తప్ప, ఎస్. రాజలింగం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బి డివిజన్ అభివృద్ధికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**కెపిహెచ్బి డివిజన్ అభివృద్ధి కోసం అలుపెరగని కృషి చేస్తున్న తెలంగాణ పీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్**



**కూకట్ పల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలను మభ్యపెడుతూ జటిలమైన సమస్యలన్నీటిని పరిష్కరించకుండా పదేళ్లు కాలయాపన చేస్తూ గాలికి వదిలేశారు. అవసరం లేకపోయినా కొన్ని సమస్యలను ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓట్లు కోసం ప్రజలను వారి ఆధీనంలో ఉంచుకోని కొత్త సమస్యలను తయారు చేశారు. వాటిలో ప్రధానమైనవి కొన్ని.. సాయి నగర్ భూముల రిజిస్ట్రేషన్ పెండింగ్, ఎల్ఐజి 630 ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ పెండింగ్, ఫుట్ పాత్‌లపై దుకాణాలు ఏర్పాటు చేయించి అనుచరులు ద్వారా వసూళ్లు మొదలు పెట్టి ట్రాఫిక్ సమస్యలు తయారు చేశారు. గోపాల్ నగర్ పార్కు స్థలాలు కబ్జాలు, హౌసింగ్ బోర్డ్స్ స్థలాలు కబ్జాలు చేశారు. కెపిహెచ్బి రమ్య గ్రౌండ్ దగ్గర ఎన్టీఆర్ పేరుతో మెమోరియల్ స్కూల్ స్టార్ట్ చేస్తున్నావని ఎలక్షన్ టైంలో ఆర్భాటానికి పోయి, చందాల రూపంలో వసూలు చేసి, ప్రభుత్వం మారిన వెంటనే స్కూల్ నిర్మాణము నిలిపివేసి, సుమారు 50 లక్షల రూపాయల ఇనుము దొంగిలించింది ఎవరు?? స్కూల్ నిర్మాణానికి చందా రూపంలో ఎలక్షన్ టైం లో కోట్ల రూపాయలు ఇస్తామన్నా ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఏమైపోయారు?? స్కూల్ నిర్మాణం ఎందుకు నిలిపివేశారు?? ప్రజల చేత ఎన్నుకోబడిన కార్పొరేటర్లు, ఎమ్మెల్యే కనీసం వీధిలైట్లు కూడా వేయించక ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారు. తర్వాత వచ్చే ఎలక్షన్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు. పిసిసి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో త్వరలో కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్లో సాయి నగర్ భూముల రిజిస్ట్రేషన్ పెండింగ్ సమస్య పరిష్కారం అవుతుంది. అలాగే పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు ఎల్ఐజి 630 ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ మొదలవుతుంది. త్వరలో రోడ్ల విస్తరణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రజలకి ఇబ్బందిగా ఉన్న ట్రాఫిక్ సమస్యలు కూడా పరిష్కరింపబడుతున్నాయి. అలాగే రమేష్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి రమ్య గ్రౌండ్ దగ్గర స్కూలు నిర్మాణం కూడా ఘనంగా ప్రారంభపడుతుంది. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి కూడా ఏర్పాట్లు జరుగుతాయి. బండి రమేష్ మాట్లాడేది తక్కువ, చేతలు ఎక్కువ ఉంటాయి. కూకట్ పల్లి నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం నిత్యం ముఖ్యమంత్రి, అలాగే మంత్రులను కలుస్తున్న ఇంచార్జ్ 1) రేషన్ కార్డులు ప్రతి ఒక్కరు అందరూ అప్లై చేసుకోండి. 2) అరులు అందరికీ ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు కాబోతున్నాయి. 3) ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీ గడప వద్దకే రాబోతున్నాయి. 4)సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది. 5) రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా స్వయం సమృద్ధి కోసం అరులు అందరికీ ప్రభుత్వ సబ్సిడీ రుణాలు మంజూరు జరుగుతున్నాయి. 6)మహిళా సాధికారత కోసం డ్వాక్రా రుణాల మంజూరు, కుట్లు మిషన్ల పంపిణీ జరుగుతుంది. మీ కాలనీలో ఏ సమస్య ఉన్నా ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని మూసాపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ధైర్యంగా కలవవచ్చు. ప్రతి సమస్య పరిష్కరింపబడుతుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువర్ నాయకుడు గాదె శివ చౌదరి తెలిపారు.

## ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురికాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి

**సమస్యలపై విస్తృతంగా పర్యటించిన బండి రమేష్**





**కూకట్ పల్లి, జూన్ 19 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురికాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. గురువారం నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారార్థం బండి రమేష్ విస్తృతంగా పర్యటించారు. బాలానగర్ డివిజన్, రాజీవ్ గాంధీ నగర్, ఎన్టీఆర్ నగర్లో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇక్కడ కొత్తగా నిర్మించిన ఈద్గాలో సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక ముస్లింల వినతి మేరకు ఇక్కడ ఈద్గాలో బోరు తవ్వించడం గదులకు నవీకరణ చేయడం జరిగింది. స్థానిక బస్తీల్లో రహదారులు, కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు రమేష్ దృష్టికితీసుకురాగా అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ రహదారులకు ఎస్టిమేషన్ వేయడం జరిగింది. పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాకు గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని రమేష్ ఎమ్మార్వో, డిప్యూటీ కమిషనర్లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, బాల నరసింహ, పప్పు హుస్సేన్, శ్రీనివాస్, మహేందర్, సుధాకర్ రెడ్డి, హర్షత్ సోను, జమ్మూ, నరేష్, ఆర్ సురేందర్, సలీం, శంకర్ గౌడ్, అనిల్, వహాజ్, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**- రాహుల్ గాంధీ దేశానికి చేస్తున్న సేవలు మరువలేనివి - పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఇంచార్జీ బండి రమేష్**



**కూకట్ పల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** రాహుల్ గాంధీ మన దేశానికి చేస్తున్న సేవలు మరువలేనని పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఇంచార్జీ బండి రమేష్ అన్నారు. గురువారం ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీలోని నెహ్రూ విగ్రహం వద్ద ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులు భారిగా హాజరై కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఇంచార్జీ బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి హాజరయ్యారు. యన్.యస్.యు.ఐ సీనియర్ నాయకులు సన్నీ ఇమ్మయేల్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశానికి ప్రతి క్షణం ప్రజా సమస్యలపై పోరాడుతున్న తీరును గుర్తు చేశారు. భవిష్యత్తులో రాజకీయ నాయకులుగా ప్రధాన మంత్రిగా అతని సేవలు దేశానికి మరింత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులు రాంచరణ్, ఆదర్శ్, సలీమ్, అభిషేక్, నవీణ్ నాయక్, రాహుల్ నాయక్, లక్ష్మణ్, విష్ణు, ప్రకాష్, చక్రీ, భార్గవ్, వేణు, చేతన్, పవణ్ యూనివర్సిటీ విద్యార్థులు బారి ఎత్తున హాజరయ్యారు.

## ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

**: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్ జూన్ 19(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## నూతనంగా నియమితులైన జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ ఇంచార్జి



**కుత్బుల్లాపూర్ జూన్ 19(ప్రజా జ్యోతి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గా శ్రీ మను చౌదరి నూతనంగా నియమితులైన సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే. సుధీర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

జగిత్యాల్ టౌన్,జూన్ 19, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి





ఆద్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మాజీ సర్పంచులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ స్ యూ ఐ వివిధ విభాగాలు వివిధ హెూదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

జగిత్యాల,జూన్ 19, (ప్రజాజ్యోతి)
లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్



కార్యాలయంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,తాజా మాజీ కౌన్సిలర్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన జిల్లా మాజీజడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్ జూన్ 19,(ప్రజాజ్యోతి):
జగిత్యాల పట్టణంలో గురువారం రోజున ముదిరాజ్ కుల బాంధవుల ఇంటి దైవం పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొని మహిళాలతో కలిసి బోనం ఎత్తిన జిల్లా తొలి మాజీజడ్పీ చైర్



పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వర్షాలు సక్రమంగా పండి పంటలు సంమృద్ధిగా పండాలని ఆ పెద్దమ్మతల్లిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్ వెంకటేశ్వర్ రావు అనురాధ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పంబాల రాము, ముదిరాజ్ అధ్యక్షులు నీలం పెద్దులు, కంకునాల గంగరాజం, జైనాపురం రాజేందర్ భీమయ్య, గంగాధర్, సుజాత మహిళలు కుల సంఘ పెద్దలు భక్తులు తదితరులు ఉన్నారు.

## ప్రతి పాఠశాలలోఅంతర్జాతీయ యోగాదినోత్సవ వేడుకలు నిర్వహించాలి

జగిత్యాల,జూన్ 19, ప్రజాజ్యోతి
అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల సందర్భంగా 2025 జూన్ 21 రోజున ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఆ రోజున జగిత్యాల జిల్లాలలోని ప్రతి పాఠశాలలో "ఆరోగ్య భారత్ నిర్మాణం"లో భాగంగా హెడ్మాస్టర్లు ప్రతి ఒక టీచర్లు ఇట్టి యోగా వేడుకలు నిర్వహించాలని అని అన్నారు దీనికి గాను ముందుగానే పంపినటువంటి యోగా లింకులE%yoga.ayush.gov.in/yoga.sangam%)ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని దానికి అనుగుణంగానే 2025 జూన్ 21 రోజున ప్రతి పాఠశాలలో యోగాను ఉదయం6:30 నుండి 7:45 వరకు నిర్వహించి పిల్లలందరికీ యోగ పట్ల ,ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని ఆరోగ్య భారత్ నిర్మించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె.రాము ఒక ప్రకటనలో తెలిపినారు. నాణ్యత గల ఫోటోలు వాట్సప్ గ్రూపులలో మరియు ఇచ్చిన లింకులో అప్లోడ్ చేయాలని తెలిపారు

## బీర్ పూర్ లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

బీర్ పూర్, జూన్ 19,( ప్రజాజ్యోతి)
బీర్ పూర్ మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం మహిళలు బోనాలు తీసుకెళ్లి పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మకు నైవేద్యం సమర్పించారు. ఇంటి నుండి మహిళలుబోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పులతోసంఘ సభ్యులు, మహిళలు, యువకులు



ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు పెద్దలు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు, పశు సంపదలతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ పోచమ్మకు నైవేద్యం, ఓడి బియ్యం సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు,సభ్యులు, యువకులు, మహిళలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

### గోదావరిఖని 1టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి

గోదావరిఖని , జూన్ 19(ప్రజా జ్యోతి):
ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి విజ్ఞప్తి చేశారు.గురువారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో రెయిన్ బో ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియమాలపై ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పటి నుండే పిల్లలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం ద్వారా వారు చిన్నప్పుడు నేర్చుకున్న ట్రాఫిక్ నియమాలు,వారి తల్లితండ్రులు,కుటుంబ సభ్యులు పాటించే విధంగా చూస్తారని,వారికీ భవిష్యత్తు లో ఉపయోగకరంగా ఉంటాయని సీఐ అన్నారు.అనంతరం పోలీసులు ట్రాఫిక్ విధులను విద్యార్థులకు వివరించారు.వారితో కలిసి ట్రాఫిక్ నియంత్రణను నిర్వహించారు.ట్రాఫిక్ నియమ నిబంధనలు,హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు,మైనర్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ వల్లకలిగే నష్టాలు,రోడ్ సేఫ్టీ వంటి కీలక అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ,రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించి సురక్షితంగా



గమ్యస్థానాల చేరడం,వాహనదారుల భద్రత రక్షణ పోలీస్ బాధ్యత గా ప్రమాద రహిత ప్రాంతంగా మార్చడం కోసమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి వారికి విద్యార్థులచే గులాబీ పువ్వులు ఇప్పించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు,ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్,గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ సిబ్బంది,రెయిన్బో స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి భాద్యత

### రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని , జూన్ 19(ప్రజా జ్యోతి):
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి



ఒక్కరి భాద్యత అని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు.గురువారం రామగుండం కార్పొరేషన్ లో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.15వ ఆర్థిక సంఘం టైడ్ నిధులు రూ.30 లక్షల అంచనా వ్యయంతో కొనుగోలు చేసిన జె సి బి మినీ ఎక్స్ కవేటర్ యంత్రాన్ని కమిషనర్ అరుణ శ్రీ తో కలిసి ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగరాన్ని పరిశుభ్రమైన సుందర నగరంగా తీర్చిదిద్దే క్రమంలో నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టడానికి ఆధునిక యంత్రాలు సమకూర్చుకుంటున్నట్లు తెలిపారు.మినీ ఎక్స్ కవేటర్ యంత్రం ద్వారా ఇక ముందు మురుగు నీటి కాలువల్లో పూడిక తీత ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు.మౌలిక వసతులైన రోడ్లు,కాలువలు,వీధి దీపాలు,నల్లా కనెక్షన్ లు తదితర పనులు అన్ని డివిజన్లలోనూ చేపట నున్నట్లు చెప్పారు.కమిషనర్ అరుణ శ్రీ నేతృత్వంలో అధికార బృందం అద్భుతంగా పని చేస్తుందన్నారు.త్వరలోనే రామగుండం నగరాన్ని అత్యద్భుత%శీ%గా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు.కాలువలు,రోడ్లపై చెత్త పడవేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి పాల్గొన్నారు.

## సెస్ ఏఈ లైన్ మెన్ పై చర్యలు తీసుకోవలనీ సీఎం కు కొలనూరు యువరైతు ట్విట్టర్లో ఫిర్యాదు

కోనరావుపేట:జూన్.19(ప్రజా జ్యోతి):
ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పొలాల వద్ద ఇష్టారీతిన స్టాటర్లు తొలగిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కోనరావుపేట సెస్ ఏఈ లైన్మెన్ శ్రవణ్ లపై చర్యలు తీసుకోవాలని కొలనూరు యువరైతు ఓరగంటి శంకర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేశారు. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ లోడ్ ఎక్కువైందని రైతుల పొలాల వద్ద స్టాటర్లు సంబంధిత రైతులకు సమాచారం ఇవ్వకుండా కోనరావుపేట సెస్ సిబ్బంది తీసుకెళ్లారన్నారు. ఈ విషయం తెలిసి లైన్మెన్ శ్రవణ్ గారిని ప్రశ్నిస్తే ఏఈ తీసుకురమ్మన్నారని తెలిపాడు తిరిగి కరెంట్ కనెక్షన్ ఇవ్వాలని రైతులంతా ప్రాధేయపడితే ఎవ్వరికీ చెప్పుకుంటారో... చెప్పుకోర్రి అంటూ సెస్ అధికారులు, సిబ్బంది దురుసుగా సమాధానం ఇచ్చారన్నారు. కోనరావుపేట మండలంలో సెస్ ఏఈ, లైన్మెన్ శ్రవణ్ ఆగడాలకు అడ్డు అదుపులేకుండా పోయిందని, లంచాలు ఇస్తే కానీ పనులు చేయడం లేదనీ తెలిపారు. సెస్ అధికారుల నిర్లక్ష్యపువైఖరి, మాటలు అన్నదాతల ఆత్మభిమానం దెబ్బతీసేలా ఉన్నాయనీ. బాధ్యులపై చర్యలు తీసుకొని పేద రైతుల వ్యవసాయ పంపు సెట్లకు కరెంట్ కనెక్షన్ పునరుద్ధరించాలని ట్విట్టర్ లో విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ లకు కూడా తెలిసేలా ట్విట్టర్ లో ఫిర్యాదును ట్యాగ్ చేయడం జరిగింది రైతులకు న్యాయం జరిగేలా చూసేందుకు ఇదే విషయంపై త్వరలోనే సీఎం ప్రజావాణితో పాటు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కార్యాలయం, మానవ హక్కుల




కమిషన్, బీసీ కమిషన్ వెళ్ళి లిఖిత పూర్వక ఫిర్యాదు చేస్తానని శంకర్ తెలిపారు.

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ( ప్రజాజ్యోతి), జూన్-19:



పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టి.జి.డబ్ల్యు.ఐ.డి.సి, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టి.జి.డబ్ల్యు.ఐ.డి.సి. ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జడ్పిహెచ్ఎస్ రామగుండం పాఠశాలకు 40 లక్షలు సిఎస్ఆర్ నిధులు అందుబాటులో ఉన్నాయని, వెంటనే



పనులు ప్రారంభించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులకు వెంటనే ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు వారం రోజులలో ప్రారంభం కావాలని అన్నారు. టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి చేపట్టిన పెద్దపల్లి ఆసుపత్రి భవనం నిర్మాణ పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ఫస్ట్ ఫ్లోర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి ఆసుపత్రికి అప్పగించినట్లు సర్టిఫికెట్ సమర్పిస్తే సంబంధిత చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు.

జిజిహెచ్ గ్రౌండ్ ఫ్లోర్ నందు 98 లక్షలతో మరమ్మత్తు పనులు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రతిపాదనలు పక్కాగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పెద్దపల్లి ఆసుపత్రిని సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ ఆప్‌పై శిక్షణ

జగిత్యాల, జూన్ 19 ,ప్రజాజ్యోతి
2025జూన్19 గురువారం రోజున జగిత్యాల ధరూర్ క్యాంప్ నందలి (డిసిఇబి)టీచర్స్ భవన్ నందు జాతీయ సాక్షర భారత్ కార్యక్రమం క్రింద జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరక్షరాస్యులను గుర్తింపచేస్తూ, వారందరిని అక్షరాస్యులుగా మార్చే కార్యక్రమంలో భాగంగా గుర్తింపజేసిన





నిరక్షరాస్యులను ఉల్లాస్ అనే ప్రత్యేక ఆప్ లో నమోదును ఎలా చేయాలి? ఎవరిని చేయాలి? అనే అంశాలపై డిఆర్డిఓ అండ్ మెప్మా శాఖ లలో విధులు నిర్వర్తిస్తున్న టిఎంసి లు వివిధ మండలాల ఏపిఎంలకు , సిసిఓలకు మరియు కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణను ఇవ్వడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె.రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాధికారి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉన్న 14 సంవత్సరాలు నిండిన నిరక్షరాస్యులను మరియు మధ్యలోనే చదువు మానేసిన 60 సంవత్సరాల లోపు వయసు గల వారిని ఒక బాధ్యతగా గుర్తించి ఉల్లాస్ అనే ఆప్ లో నమోదు చేసి వారికి కనీస అక్షర జ్ఞానాన్ని ఇచ్చి వారి జీవితానికి ఒక దారి చూపాలని అందులో మీరందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యా సమన్వయకర్త శ్రీ ప్రతాప్ రావు గారు, జిల్లా సార్వత్రిక విద్యా సమన్వయకర్త శ్రీ సిహెచ్ .నాగేశ్వరరావు గారు, డిఆర్డిఏ డిపిఎం మల్లేష్ గారు మెప్మా పిడి శ్రీనివాస్ గారు జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు మరియు రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## అటల్ టింకరింగ్ మేకతాన్ బూట్ క్యాంప్

జగిత్యాల టౌన్,జూన్19, ప్రజాజ్యోతి
జగిత్యాల లోని పురాతన ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు మూడు రోజుల అటల్ టింకరింగ్ మేకథన్ బూట్ క్యాంప్ ను జిల్లా విద్యాధికారి శ్రీ రాము ప్రారంభించారు వైద్యాధికారి రాము మాట్లాడుతూ బూట్ క్యాంప్ లో



పాల్గొంటున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిశ్యత్ నైపుణ్యాలను పొందడానికి ఈ శిక్షణబాగాఉపయోగాపడుతుందని కొత్త సాంకేతికత అవసోపాన పట్టాలని,బాగా చదువుకొని భవిష్యతు లో సమాజానికి ఉపయోగపడే సాంకేతిక నిపుణులుగా , శాస్త్రవేత్తలు గా , డాక్టర్లు గా ఉన్నత మైన వ్యక్తులుగా ఎదగాలని ప్రేరేపించారు. హైదరాబాద్ కర్మన్ ఘాట్ ఏ.టి.ఎల్. నుండి మూడు రోజులపాటు ఇక్కడే ఉండి శిక్షణనిస్తున్న గణేష్,పవన్ లను అభినందించారు, వీరి శిక్షణ లో ఏ.ఐ/ ఏం.ఎల్ ,కోడింగ్, 3డి ప్రింటింగ్ లను బాగా నేర్చుకొని భవిష్యతు లో ఉన్నతమైన సాంకేతిక నిపుణులుగా రాణించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇలాంటి మంచి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చాలా ఉపయోగం అని పాఠశాల ప్రదానోపాధ్యాయుల శ్రీమతి చంద్రకళ అన్నారు. నీతి ఆయోగ్ పర్యవేక్షణ విజ్ఞాన్ ఆశ్రం యూనిసెఫ్ సహకారం తో నడుస్తున్న అటల్ టింకరింగ్ లాబ్ లద్వారా ఈ మేకతాన్ బూట్ క్యాంప్ విద్యార్థులకు చాల ఉపయోగపడుతుందని అందరూ భవిష్యత్ సాంకేతికతలో శిక్షణ పొంది ఉపయోగించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ ఉద్బోధించారు.కార్యక్రమం లో జిల్లా సమగ్రశిక్ష కోఆర్డినేటర్ కొక్కుల రాజేష్, ఏ టి ఎల్ ఇంచార్జ్ ఉపాద్యాయులు విద్యాదేవి పాల్గొన్నారు

## కాంగ్రెస్ కార్యాలయంలో రాహుల్ జన్మదిన వేడుకలు

చొప్పదండి, జూన్ 19(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా




చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ అత్యున్నత పదవి చేపట్టాలని,తన నాయకత్వంలో భారతదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూం రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్,ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి, రమేష్, కదారి శంకర్, దుస కైలాసపతి,హన్మంతు రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్,పతిపాక నరేష్,జక్కుల అనిల్, చుప్ప శ్రీనివాస్,చిలుక సంజీవ్, గుంటి స్వరూప,గ్రామ శాఖ అధ్యక్షులు,సత్తు శ్రీనివాస్,గన్ను సంజీవరెడ్డి,రవీందర్ రెడ్డి, పాలురి ప్రసాద్,కొట్టే చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్, కనుమల్ల రాజశేఖర్, ఎలుగు రాజేందర్,కలెపెల్లి అజయ్ బాబు,బండారి రాజేష్,చాంద్ పాషా, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో భూభారతి రెవెన్యూ సదస్సు

చొప్పదండి, జూన్ 19(ప్రజా జ్యోతి):
చొప్పదండిలోని జెడ్ పి హెచ్ ఎస్ (బాలురు) లో గురువారం భూభారతి



(%=ా=%) చట్టం-2025 రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తాహశీల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ రికార్డులలో పేర్ల తప్పు, విస్తీర్ణం లో పొరపాట్లు, సాదాబై నామాలు తదితర భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, కొండగట్టు ఆంజనేయ స్వామి ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి, మార్కెట్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, నరేష్, గంగయ్య, గుర్రం రాజేందర్ రెడ్డి, కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే రాగమయి

### ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

సత్తుపల్లి, జూన్19(ప్రజా జ్యోతి): ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పట్టణంలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



పట్టుదల, ఓపిక,ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిన నాయకుడని, మీలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని నీతి నిజాయితీగా ప్రజలకు పరిపాలన సేవలు అందిస్తున్నామని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ, ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు వంటగ్యాస్,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచామని, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వం మరింత బలంగా బలపరిచి, ఆయనను ప్రధానమంత్రిని చేయడమే మా లక్ష్యం అని అన్నారు. అలాంటి నాయకులను ప్రధానమంత్రిని చేస్తే నిరుపేదలు దేశంలో ఎంతో అభివృద్ధిలోకి వస్తారని ప్రతి ఒక్కరూ సహకరించి ఆయనను ప్రధానమంత్రి చేసే విధంగా అందరూ పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ మండల అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,శివవేణు, చల్లగుండ్ల నరసింహారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, వినుకొండ కృష్ణ,కమల్ పాషా ,యూనస్,రఫీ, దూదిపాల రాంబాబు,చారి గఫార్,రామారావు,షరీఫ్, చల్లగుండ్ల కృష్ణయ్య, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ అక్రమణలు తొలగింపు ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకారించాలి

### ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక నగరంలోని పలు కీలకమైన రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయం, పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను




ట్రాఫిక్ పోలీసులు గురువారం తొలగించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.కమన్ బజార్, కస్బాబజార్, పాత బస్టాండు రోడ్డులో కిలోమీటర్ల మేర ఫుట్ పాత్ ల మీద చిరు వ్యాపారాలు, వ్యాపార సముదాయాలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్ల వ్యాపారాలు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో పాటు వాహనాలు పార్క్ చేస్తుండడంతో ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఇటీవల వ్యాపారులకు పలు సూచనలు చేశామని తెలిపారు.నగరంలో పెరుగుతున్న రద్దీ దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా స్థానిక వ్యాపారులు ట్రాఫిక్ పోలీసులకు సహకారించాలని సూచించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి: ఏఐటీయూసీ

సత్తుపల్లి, జూన్19(ప్రజా జ్యోతి): సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఖమ్మం జిల్లా విద్యాశాఖ ప్రధాన అధికారి సామినేని సత్యనారాయణకి



ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు తీర్చాలని, పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ నక్క రాజేశ్వరరావు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, ఏఐటీయూసీ సత్తుపల్లి మండల కార్యదర్శి తెలగారపు రామారావు, మధ్యాహ్నం వర్కర్స్ యూనియన్ కార్మికురాలు కర్లపూడి లక్ష్మి,తెలగారపు కనకదుర్గ,నిమ్మటూరి కృష్ణవేణి,అల్లిక కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్.నజీరుద్దిన్ ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: గురువారం కూసుమంచి మండలం,కూసుమంచి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్.నజీరుద్దీన్ ఇటీవల ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రి నందు ఆపరేషన్ చేయించుకొని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్



నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 4 విడతల్లో 5 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ

### ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా చర్యలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించు



కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులు మేళ్ళచెరువు వెంకమ్మ, గరిక రాధ లతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం



అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## స్వార్థ శ్రామికుడు రాహుల్ గాంధీ: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

### డిసిసి లో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

ఖమ్మం, ప్రతినిధి ప్రజా జ్యోతి: గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో లోక్ సభ పక్షనేత ఏ ఐ సి సి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ కి 55 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశం కోసం తన నానమ్మ ని పోగొట్టుకున్నాడని కానీ ఆ నానమ్మ నుండి వొచ్చిన మొండి పట్టుదలని పోగొట్టుకోలేదు అని అన్నారు. దేశం కోసం అత్యున్నత పదవిని త్యాగం చేసిన అమ్మకి కొడుకుగా తమని ద్వేషించిన వాళ్ళని సైతం ప్రేమించాడాని కానీ తన ప్రజల మీద ప్రేమని మాత్రం ఎప్పుడూ వొదులుకోలేదు అని తెలిపారు. మనుషులందర్నీ ఒకేలా ప్రేమించే మంచి మనసుని కొంతమంది ఎంత నిందించినా, ఎంత ద్వేషించినా చిరునవ్వుతో భరించాడు కానీ ప్రేమించటం మాత్రం మానుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, ఐఎన్ టి యు సి, యూత్ కాంగ్రెస్,సేవాదళ్, మైనారిటీ, ఓబీసీ సెల్ అధ్యక్షులు – దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, వేజండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్




నాయకులు మద్దినేని రమేష్,మిక్కిలినేని నరేంద్ర,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్,చామకూరి వెంకటనారాయణ, మలీదు వేంకటేశ్వరరావు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్ భేగ్, దేవత్ శంకర్ నాయక్, కన్నం ప్రసన్నకృష్ణ,నగర కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,సంపటం నరసింహారావు,షేక్ జానిమియా,యూసఫ్, జాకీర్ హుస్సేన్, నాళం సతీష్, బోడ శ్రావణ్, రజ్జీ, కాళంగి కనకరాజు, బీరెడ్డి రమేష్,కొలికపొంగు రమేష్ ,మహమూద్, బొమ్మ ఉదయ్, నూకారపు వేంకటేశ్వరరావు,గడ్డం వెంకటయ్య, షేక్ పాషా, జాని, జి వి వి ఎల్ నరసింహారావు,ముజాహిద్దీన్,నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్, జగదీష్, పర్వత శ్రీనివాస్,హరినాథ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాస్, బెజ్జం గంగాధర్, అల్లే సాయికిరణ్,దండా ప్రసాద్, బిక్షపతి రాథోడ్, కలిమెల భద్రం,ఫరీద్ ఖాద్రి,సక్రూ,ఊరుకొండ చంద్రిక,అన్నపూర్ణ,ప్రతిభారెడ్డి, లక్ష్మీ, సుగుణ,కిరణ్, రమాదేవి , అభిరామ్ , రమణ, సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్యాంగ్ వర్క్ ను పరిశీలించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ రెండు తారీకు నుంచి ప్రారంభించిన వందరోజుల ప్రణాళికలో భాగంగా గురువారం 46 డివిజన్లో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను కార్పొరేటర్ కన్నం వైష్ణవి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచన ప్రకారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వందరోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్నారని అందులో భాగంగా రెండు



రోజులుగా మా డివిజన్ పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించామని తెలిపారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేసినట్లు తెలిపారు. పారిశుధ్య కార్మికులు విధిగా బూట్లు బ్లౌజులు ధరించాలని తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలని కోరారు. చెత్తను రోడ్ల పైన వేయకుండా చెత్త బండి ఆటోలలో లేదా ట్రాక్టర్లలో వేయాలని ప్రజలను కోరారు. అందరూ సహకరిస్తేనే వీధులు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు జవాన్ శ్రీనివాస్ పారిశుద్ధ్య సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

టేకులపల్లి,జూన్ 19, ప్రజాజ్యోతి : టేకులపల్లి మండలంలోని పాత తడికలపూడి గ్రామానికి చెందిన పాస్టర్ బట్టు దేవరాజ్ అనారోగ్యంతో ఖమ్మం హాస్పటల్ చేరి చికిత్స చేయించుకునీ వచ్చాడని తెలుసుకొని టేకులపల్లి మండల పాస్టర్స్



ఫెలోషిప్ కమిటీ సభ్యులు అతనీ కుటుంబపరిస్థితిని ,పాస్టర్ ఆరోగ్య పరిస్థితిని గమనించి అనారోగ్యముతో బాధపడుతున్న వారి కొరకు ప్రార్థన చేసి మండలంలోని పాస్టర్స్ సహకారంతో ఆర్థిక సాయం6000 వేల రూపాయలు అందజేశారు. టేకులపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ప్రెసిడెంట్ జి .రాజు రామ్ చందర్, సెక్రెటరీ టి .బోయాజ్ ,జాయింట్ సెక్రటరీ ఎం .మార్కు ,సభ్యులు బి. అబ్రహం, దానియేలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పెనుబల్లి, జూన్ 19 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి పై గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బోనకల్లు మండలం గార్లపాడు గ్రామానికి చెందిన గుడికందుల కోటేశ్వరావు తన తల్లి సావిత్రి తో కలసి ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి వెళుతుండగా గుర్తుతెలియని వాహనం వెనుక నుండి ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సావిత్రి అక్కడికక్కడే మరణించగా కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం తెలుసుకున్న విఎం బంజర ఎస్ఐ వెంకటేష్ తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి గాయపడిన కోటేశ్వరావును పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రైవేటు "ఫీ"జులుం

**-అధిక ఫీజులు వసూళ్లపై..**

**-యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ!**

**-ప్రభుత్వ నిర్ణయం మేరకే ఫీజులు వసూలు చేయాలని డిమాండ్!**

**-కార్పొరేట్ స్కూళ్లలో నియంత్రణ లేని ఫీజులు?**

**-పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలి**

**-ఫీజు నియంత్రణ కమిటీని నియమించాలని డిమాండ్!**

**-ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత**

**-త్వరలోనే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో చర్చలు జరుపుతానన్న ఎమ్మెల్యే**

ఇల్లందు, జూన్ 19, ప్రజాజ్యోతి: చదువుకునే పరిస్థితి నుండి... చదువుకునే పరిస్థితులు నెలకొన్నాయి. దశాబ్దాల క్రితం ఎక్కడో ఒక దగ్గర కనిపించే ప్రైవేట్ పాఠశాలలు ప్రస్తుతం పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. మాయమాటలతో.. నమ్మశక్యం గాని హామీలతో... తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తూ కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు విద్యను వ్యాపారం చేసి.. కోట్లు గడుస్తున్నాయనేది వాస్తవం. ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ.. విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయనే బహిరంగ ఆరోపణలు లేకపోలేదు. ఇక తల్లిదండ్రులు సైతం మార్కులు, ర్యాంకుల మోజులో పడి ఆర్థిక ఇబ్బందులున్నా కానీ తమ పిల్లల భవిష్యత్తు అంటూ.. విద్యార్థుల ఇష్టాన్ని గాలికి వదిలేస్తూ.. బలవంతపు చదువులు... బలం లేని పునాదుల్లా మారుతున్నాయి..

విద్యా పూర్తిగా వ్యాపారంగా మారిపోయింది. చదువుకునే రోజులు పోయి, చదువు కొనుక్కునే రోజులు వచ్చాయి. ప్రాథమిక విద్య నుండి ఉన్నత






విద్య వరకు పేదవాడి శ్రమ దోపిడిగా మారిందనే చెప్పొచ్చు. పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పడుతున్న తపన ప్రైవేటు విద్యాసంస్థలకు లాభ మార్గంగా మారింది.

**యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నిరసన ర్యాలీ**

ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లపై ఇల్లందు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు రోజురోజుకు అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజల విద్యను భారం చేస్తున్నాయని, రాజ్యాంగంలో హామీగా ఇచ్చిన సమాన విద్య హక్కును నేరుగా ప్రభావితం చేస్తుందని యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ పేర్కొన్నారు. కార్పొరేట్ స్కూల్స్ లలో ప్రభుత్వం నిర్ణయించిన పరిమితికి లోబడి ఫీజులు వసూలు చేయించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం పేద విద్యార్థులకు ఉచిత విద్య, స్కాలర్ షిప్ అందేలా చూడాలని, నిర్దిష్టమైన ఫీజు నియంత్రణ కమిటీని నియమించాలని కోరారు.

**పేద విద్యార్థులకు ఉచిత విద్య అందేనా**

ప్రభుత్వం నిబంధన ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాల్సి ఉంది. ఇల్లందులో మాత్రం అధిక పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నప్పటికీ, కొన్ని పాఠశాలల్లో మాత్రం ఉచిత విద్య అందించకపోగా, ఇప్పటి ముప్పడిగా తల్లిదండ్రుల ముక్కు పిండి మరి ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి ఏటా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లులు వేస్తున్నట్లు సమాచారం.

**అర్హత లేని వారితో విద్యాబోధన**

ప్రభుత్వ పాఠశాలల్లో బిఈడి, టిటిసి పూర్తి చేసిన వారినే ప్రభుత్వం ఉపాధ్యాయులుగా నియమిస్తుంది. కానీ ప్రభుత్వ నిబంధన ప్రకారం కానీ అర్హత లేని వారిని ప్రైవేట్ పాఠశాలల్లో టీచర్లుగా నియమించవద్దు. ప్రైవేటు పాఠశాలల్లో కొంతమేర అర్హత (బిఈడి, టిటిసి) ఉన్నవారిని నియమించి విద్యాబోధన చేయడం జరుగుతుంది. కొన్ని పాఠశాలల్లో మాత్రం ఆయా యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇంటర్, డిగ్రీ చదివిన వారితో విద్యాబోధన చేయించడం జరుగుతుందని సమాచారం. ఇలా నిబంధనలు పాటించని యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ప్రైవేటు యాజమాన్యాలతో మాట్లాడుతాను: ఎమ్మెల్యే కోరం

ఇల్లందు ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులో నియంత్రణ లేకపోవడం వల్ల యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రైవేటు యాజమాన్యాలతో మాట్లాడి ఫీజుల నియంత్రణ, పాఠశాలల ప్రాంగణాలలో తప్పనిసరిగా క్రీడల కోసం స్థలం ఉండేలా చూస్తాను. ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందులో పేద విద్యార్థులు అధికంగా ఉన్నారని, ప్రైవేటు విద్యాసంస్థల్లో నేటి పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు వారి పిల్లలను చేర్పిస్తున్నారు. గతంలో కమ్యూనిస్టు పార్టీలు పాఠశాలల్లో అధిక ఫీజులు తగ్గించాలని ఆందోళనలు చేసేవారని, ప్రస్తుతం యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ సంయుక్త ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు చేయడం జరుగుతుంది. అదేవిధంగా నూతన భవనాలు కట్టి, వాటిని ఫీజుల రూపంలో వసూలు చేయడం, యాజమాన్యాలు ఫీజుల ద్వారానే భవనాలు కట్టారని, వారు సొంతగా కట్టించలేదు. ముఖ్యంగా ప్రవేటు పాఠశాలలో ఫీజులు తగ్గేలా చూస్తాను. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియాలలో విద్య అందించడం జరుగుతుంది. ప్రైవేటు పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యనభ్యసిస్తే నాణ్యమైన విద్య అందుతుంది. ప్రైవేటు యాజమాన్యాలు ఆయా పాఠశాలల్లో బిఈడి, టిటిసి అర్హత గల టీచర్లను నియమించాలి. కొన్ని యాజమాన్యాలు ఇంటర్, డిగ్రీ చదివిన వారితో విద్య బోధన చేస్తున్నారు. ఇలానే అర్హత ఉన్న టీచర్లను నియమించి విద్య అందించని పాఠశాలలను బంద్ చేసేలా చూస్తాం. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా బిఈడి, టిటిసి పూర్తి చేసిన టీచర్లు ఉండాలి.

**ఫీజులను నియంత్రించాలి: ఈసం లక్ష్మణ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్, ఇల్లందు**

ఇల్లందులోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చేయాలి. పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలి. ప్రభుత్వ నిబంధన మేరకు అర్హత కలిగిన టీచర్లచే విద్యాబోధన చేయాలి. అదేవిధంగా ఫీజుల నియంత్రణ కమిటీని నియమించాలి. విద్య పేరుతో వ్యాపారం చేస్తే ఊరుకోం. ఎమ్మెల్యే స్పందించి ఫీజుల దోపిడిని అరికట్టాలి. విద్యార్థులకు అర్హత గల టీచర్లు ఇచ్చే విద్యను అందించారు.

## మున్నూరు కాపుల ఎదుగుదలకు కృషి చేస్తా.. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు!

బాన్సువాడ జూన్ 19 (ప్రజా జ్యోతి )
కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూరు మండల నికి చెందిన మున్నూరు కాపు అధ్యక్ష కార్యదర్శులు గురువారం ఇండస్ట్రీస్ చైర్మన్ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుకు కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు . అనంతరం



కాసుల బాలరాజు మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలని ప్రతి గ్రామంలో మున్నూరు కాపు కళ్యాణమండపాలు, ప్రభుత్వం ద్వారా రావలసిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు పోవాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపులు రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్నప్పటికీ రాజకీయపరంగా వెనుకబడ్డారని ఆయన పేర్కొన్నారు మున్నూరు కాపులకు ఏ కష్టం వచ్చినా నేను మీ ముందు ఉండి మీకు ఎల్లవేళలా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మేకల విటల్ ఆయా గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద వస్తే ముందు వరుసలో ఆర్ఎంపి సీతలే రమేష్!

కోటగిరి జూన్ 19 (ప్రజా జ్యోతి):
కోటగిరి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి సతీష్ కి యాక్సిడెంట్



అయిందని పోలీసు కానిస్టేబుల్ వాసు .%ణతీ% సీతలె రమేష్ కు తెలియజేసి వాట్సాప్ స్టేటస్ పెట్టడం వలన వెంటనే స్పందించిన డాక్టర్ ఆర్ఎంపి సీతాలే రమేష్ వారి స్నేహితుల ద్వారా 18,000 జమచేసి వారి ఇంటికి స్నేహితులు దత్తు పటేల్,కిరణ్ కల్లూరు,పంచరెడ్డి తో కలిసి రాంపూర్ వెళ్లి డబ్బులు అందజేయడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు డాక్టర్ సీతాలే రమేష్ కు అభినందించారు.

## వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ వాహనం బోల్తా

ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 19
వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా కారు గురువారం ఉదయం అదుపుతప్పి




బోల్తా పడింది. కారులో సురేష్ బాబా, , కుమార్, వెంకట్ ముగ్గురు కలిసి హైదరాబాద్ వెళ్తుండగా వర్ని మండలం కూనిపూర్ శివారులో ఈ సంఘటన జరిగింది ఒక్కసారిగా అదుపుతప్పి పొలంలోకి తీసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాదంలో ఇద్దరి కాళ్లకు గాయలైనట్లు తెలిసింది.

## వీధికుక్కల దాడితో చిన్నారి గాయపాటు

### తల్లిపైనా దాడికి యత్నం.. స్థానికుల్లో భయాందోళనలు

రాజంపేట జూన్ 19 (ప్రజా జ్యోతి)



రాజంపేట మండల కేంద్రంలో వీధికుక్కల దాడి చిన్నారి ప్రాణాలను బెట్టే స్థాయికి చేరింది. గడ్డమిడి నిధ్విత్ నాని (6) అనే చిన్నారి ట్యూషన్‌కు వెళ్లేందుకు సాయంత్రం ఇంటి బయటకు వచ్చిన సమయంలో గుంపుగా వచ్చిన వీధికుక్కలు అతనిపై దాడి చేశాయి. ఒక కుక్క చిన్నారి ముడ్డిని కరచి తీవ్రంగా గాయపరిచింది. ఈ దృశ్యాన్ని గమనించిన తల్లి సంతోష అక్కడికి పరుగెత్తి కుక్కలను తరుమే ప్రయత్నం చేసింది. అయితే కుక్కలు ఆమెపైనా దాడి చేయబోయాయి. ఆ సమయంలో అటుగా వెళ్లిన ఓ వ్యక్తి ధైర్యంగా స్పందించి కట్టలతో కుక్కలను తరిమాడు. తీవ్రంగా గాయపడిన బాలుడిని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బాలుడు చికిత్సలో ఉన్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామంలో వీధికుక్కల పెరిగిన ఉనికి పట్ల ప్రజల్లో భయం నెలకొంది. చిన్నారులు, వృద్ధులు బయటకు రావడానికి కూడా భయపడుతున్నారని వారు చెబుతున్నారు. ఇటువంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కుక్కల వేట, నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆపరేషన్ కగార్ నిలిపివేయండి

మొదటిపేజీ తరువాయి..

ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఉన్నంత వరకు కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీసీ నాయకుడిని అయినందుకే తనపై కక్షగట్టి అసత్య ప్రచారాలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గంలో త్వరలోనే కొండా సుస్మిత పటేల్ రంగ ప్రవేశం చేస్తారని తెలిపారు. కొండా సురేఖ మంత్రి పదవి పోతుందని కొంతమంది ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కొండా సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోదని స్పష్టం చేశారు. తమ వెంట సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ ఉన్నారని కొండా మురళి పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో ప్రారంభమైన మెగా రెసిడెన్షియల్ ప్రాజెక్ట్

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
జీహెచ్‌ఆర్ ఇన్‌ఫ్రా , లక్ష్మీ ఇన్‌ఫ్రా మరియు అర్బన్‌బ్లాక్స్ రియాలిటీ ప్రమోటర్ల ఉమ్మడి భాగస్వామ్య సంస్థ అయిన జీహెచ్‌ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్ పి, ఈరోజు "ది కాస్కేడ్స్ నియోపోలిస్" పేరిట రూ. 3169 కోట్లతో లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తోన్నట్లు వెల్లడించింది. ఇది హైదరాబాద్‌లో విలాసవంతమైన జీవనాన్ని పునర్నిర్వచించనుంది. దాదాపు 217 మీటర్ల ఎత్తుతో ఐదు 63 అంతస్తుల టవర్లు కలిగి ఉన్న ఈ ప్రాజెక్ట్, సమకాలీన డిజైన్, పర్యావరణ అనుకూల జీవనం మరియు స్మార్ట్ హోమ్ ఆటోమేషన్ ల అద్భుత సంగమంతో ప్రతిష్టాత్మక ల్యాండ్‌మార్క్‌గా (మార్చి 2030 నాటికి కొనుగోలుదారులకు అప్పగించడం లక్ష్యంగా పెట్టుకుంది) మారనుంది. వ్యూహాత్మకంగా నియోపోలిస్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ 7.34 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుంది. ఈ ప్రాజెక్టులో 1,189 అద్భుతంగా రూపొందించబడిన 3BHK మరియు 4BHK అపార్ట్‌మెంట్‌లు ఉంటాయి, ఇవి విశాలమైన 2,560 చదరపు అడుగుల నుండి ఆకర్షణీయమైన 4,825 చదరపు అడుగుల వరకు విస్తరించి ఉంటాయి, వీటితో పాటు 54వ అంతస్తులో ప్రైవేట్ కొలనులను కలిగి ఉన్న 10 ప్రత్యేకమైన ట్రిపుల్ పెంట్‌హౌస్‌లు ఉంటాయి. ఏడు అంతస్తులలో పార్కింగ్ (2 బేస్‌మెంట్ + 5 పోడియం) ఉండటం వల్ల అపార్ట్మెంట్ నివాసితులకు తగినంత స్థలం, భూమి మీద మరియు ఆకాశ హర్మ్య స్థాయి సౌకర్యాల పరంగా భరోసా కలుగుతుంది, సమగ్ర ఆరోగ్యం , పర్యావరణ బాధ్యతకు ప్రాధాన్యతనిచ్చే లగ్జరీ మరియు స్మార్ట్ లివింగ్ స్పేస్‌ల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఈ ప్రాజెక్ట్ జాగ్రత్తగా రూపొందించబడుతుంది.

ప్రముఖ ప్రపంచ వాస్తుశిల్పులు భవిష్యత్ నిర్మాణాన్ని రూపొందించడానికి ముందుకు వచ్చారు
ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా అనేక దశాబ్దాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ది కాస్కేడ్స్ రూపొందించబడుతుంది. యుహెచ్‌ఏ లండన్ (కాన్సెప్ట్ ఆర్కిటెక్ట్), కూపర్స్ హిల్ సింగపూర్ (ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్), స్టూడియో హెచ్ బి ఏ సింగపూర్ (ఇంటీరియర్ డిజైన్ – సౌకర్యాలు) మరియు బురో హాపోల్డ్ (యుకె) (స్ట్రక్చరల్ ఇంజనీరింగ్) వంటి ప్రముఖ ప్రపంచ కన్సల్టెంట్ల నుండి అమూల్యమైన సూచనలు మరియు సలహాలతో అభివృద్ధి చేయబడుతున్న ఈ టవర్లు ప్రకృతిలో ఉన్న జలపాతాల నుండి ప్రేరణ పొందాయి. నివాసితులకు జీవన అనుభవాన్ని మెరుగుపరిచే రీతిలో భద్రతా సేవలు మరియు ధృవపత్రాలు
క్విన్టెసెన్షియల్లీ ద్వారా అంతర్జాతీయ భద్రతా సేవలు నివాసితులకు అపూర్వమైన ప్రయోజనం చేకూరుస్తాయి; ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన అనుభవాలను పొందేందుకు అనువుగా వివేకవంతమైన రీతిలో వ్యక్తిగతీకరించిన జీవనశైలి నిర్వహణ సేవలను అందించడం దీని లక్ష్యం. ప్రయాణం నుండి ప్రత్యేకమైన మరియు అనుకూలీకరించిన అభ్యర్థనల వరకు ప్రతిదానినీ తమ కస్టమర్ల కోసం సౌకర్యవంతంగా అందుబాటులోకి తీసుకురావటమే వారి గ్లోబల్ నెట్‌వర్క్ లక్ష్యంగా పెట్టుకుంది.
ఈ ప్రాజెక్ట్ వెల్ ( WELL) ప్రీ-సర్టిఫికేషన్ (సాధించిన తర్వాత, ఇది దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి నివాస ప్రాజెక్ట్ కావచ్చు) మరియు ఐజిబిసి ప్లాటినం ప్రీ-సర్టిఫికేషన్‌ను కూడా లక్ష్యంగా పెట్టుకుంది. ఆరోగ్యం, సంక్షేమం మరియు పర్యావరణ నిర్వహణ కోసం ప్రపంచ ప్రమాణాలను సాధించాలనే అచంచలమైన నిబద్ధతను ఇది ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టులో విద్యుత్ పొదుపు వ్యవస్థలు, అధిక-పనితీరు గల నిర్మాణ సామగ్రి, కామన్ ఏరియాలకు సౌరశక్తి, వర్షపు నీటి సేకరణ మరియు ఇండోర్ వాతావరణాన్ని మెరుగుపరచడానికి అధునాతన గాలి శుద్ధీకరణ వ్యవస్థలు భాగంగా ఉంటాయి. ఇవి ఈ ప్రాజెక్ట్ కార్బన్ పాదముద్రను గణనీయంగా తగ్గిస్తాయి




మరియు పర్యావరణ అనుకూల జీవన పద్ధతులను ప్రోత్సహిస్తాయి
"జీవితం యొక్క నిజమైన సారాంశం శారీరకంగా మరియు భావోద్వేగంగా ఆరోగ్యంను పెంపొందించే ప్రాంగణాలను సృష్టించడంలోనే ఉందని మేము నమ్ముతున్నాము. నియోపోలిస్ ఒక ప్రాంతంగా అనేక పచ్చని ప్రదేశాలు మరియు ఇరువైపులా అధిక మొత్తంలో చెట్లను కలిగి వున్న విశాలమైన రోడ్లను కలిగి ఉంటుంది , ఇది ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది." అని జీహెచ్‌ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్ పి భాగస్వామి, (జిహెచ్‌ఆర్ ఇన్‌ఫ్రాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు) శ్రీ కార్తీష్ రెడ్డి ఎం అన్నారు. ఆయనే మాట్లాడుతూ "వీటితో పాటు, ది కాస్కేడ్స్ నియోపోలిస్ అనేది ల్యాండ్‌స్కేప్ గార్డెన్స్ నుండి వెల్‌నెస్ జోన్‌ల వరకు సమగ్ర వెల్‌నెస్‌పై దృష్టి సారించడం ద్వారా విలాసవంతమైన జీవనానికి మించి ముందుకు సాగడానికి రూపొందించబడింది. ఇది అపార్ట్మెంట్ నివాసితులు కేవలం నివసించటానికి మాత్రమే కాకుండా అభివృద్ధి చెందడానికి సహాయపడే జీవన అనుభవాన్ని అందించడం గురించి... " అని అన్నారు.
"మేము ఇక్కడ నియోపోలిస్‌లో అసాధారణమైనదాన్ని నిర్మిస్తున్నాము. దీనిని నిజం చేయడానికి మేము మా కొన్ని కీలక బలాలు లేదా ప్రత్యేకతలపై ఆధారపడుతున్నాము. ఆలోచన, యుఎస్ పి లు మరియు ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయటం పరంగా మా అనుభవంపై మా నమ్మకం; రెరా రిజిస్ట్రేషన్‌తో సహా అవసరమైన అన్ని ఆమోదాలతో చట్టపరమైన అనుమతులు; ఎస్ బి ఐ నుండి రూ. 900 కోట్ల మంజూరు మరియు ప్రాజెక్ట్‌కు సజావుగా నిధుల ప్రవాహంతో సహా సరైన నిధి ప్రణాళిక; సకాలంలో పూర్తి చేయడం, ప్రాజెక్టులను నివాసితులకు చెప్పిన సమయానికి అప్పగించటమనే మా గ్రూప్ సంస్థల విశ్వసనీయత వంటి అంశాలపై మా నమ్మకాన్ని ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ అంశాలు పెట్టుబడిదారులు మరియు కొనుగోలుదారులు, ఇద్దరి విశ్వాసానికి ఎల్లప్పుడూ దోహదపడతాయి" అని జీహెచ్‌ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్ పి యొక్క భాగస్వామి శ్రీ లక్ష్మీ నారాయణ జి (లక్ష్మీ ఇన్‌ఫ్రాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు) వ్యాఖ్యానించారు.
"డెవలపర్లుగా, మేము ప్రతి ప్రాజెక్ట్‌కీ ప్రత్యేకమైనదాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తాము . ఈ అభివృద్ధి దానికి నిజమైన నిదర్శనం" అని జీహెచ్‌ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్ పి భాగస్వామి శ్రీ శరత్ వి (అర్బన్‌బ్లాక్స్ రియాలిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు) వివరించారు. ఆయనే మాట్లాడుతూ "ప్రపంచ స్థాయి జీవన అనుభవాన్ని నిర్ధారించడానికి మేము తాజా డిజైన్ మరియు జీవనశైలి ధోరణులను జాగ్రత్తగా అనుసరిస్తున్నాము, నాణ్యమైన ఫీచర్లు మరియు సౌకర్యాలను మిళితం చేసాము, తద్వారా ప్రపంచ శ్రేణి జీవన అనుభవాలను అందించనున్నాము. ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఆకర్షణలలో ఆకర్షణీయమైన గ్లాస్ లిఫ్టర్‌లతో కూడిన ప్రత్యేకమైన స్కై లాంజ్, రూఫ్‌టాప్ ఇన్ఫినిటీ పూల్‌ను కలిగి ఉన్న ఉత్కంఠభరితమైన స్కై గార్డెన్, ప్యాడిల్ టెన్నిస్, పికిల్ బాల్ కోర్ట్, అంకితమైన యోగా డెక్ మరియు అవుట్‌డోర్ జిమ్ ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో రెండు హెలిప్యాడ్‌లు, అన్ని టవర్లను అనుసంధానించే స్కై బ్రిడ్జి మరియు 200,000+ చదరపు అడుగుల విశాలమైన 7-అంచెల సౌకర్యాలు ఉంటాయి, వీటిలో విలాసవంతమైన 50,000+ చదరపు అడుగుల క్లబ్‌హౌస్ కూడా ఉంటుంది" అని అన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
- విజయవంతంగా జనగామ జిల్లా మహాసభ

జనగామ, జూన్ 19(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు నిర్వర్తించిన పాత్ర కీలకమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్




ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరించడం సరైంది కాదని అన్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.
గురువారం జనగామలోని గాయత్రి గార్డెన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా.. జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అం ఆందోళన చేస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పాలకుల పక్షం కాదని, ఈ సంఘం ఏ ఒక్క పత్రికకు,పార్టీకి అనుబంధం కాదని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని యూనియన్ సంస్థగా మార్చి తమ స్వప్రయోజనాల కోసం జేబు సంస్థగా వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.



అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జనగామ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉ ంటుందని వారన్నారు. సన్నాహక కమిటీ కన్వీనర్ నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడితాడు బాపురావు,జనగామ జిల్లా కార్యదర్శి ఎనమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జనగామ జిల్లా కార్యవర్గం ఎన్నిక :**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జనగామ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నీలా నరేష్ బాబు (మెట్రో), ప్రధాన కార్యదర్శిగా చింతకింది కృష్ణమూర్తి (స్పాట్ వాయిస్), కోశాధికారిగా కూచన సుప్రీమ్ (టి ఛానల్ ), జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ (మన సాక్షి గొంతుక),గంగరబోయిన జానకి రాములు(దిశ), నాసగోని శ్రీనివాస్(ప్రజాదర్బార్), కార్యవర్గ సభ్యులుగా జాజాల బాలయ్య (తెలుగు ప్రభ), భాగిర్తి నరేష్ (ప్రజాదర్బార్ )వేముల నరసింగం (జ్యోతి), రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వల్లాల జగన్(స్కైలైన్),ఎనమల్ల సత్యనారాయణ(జనం సాక్షి), నారబోయిన గోపాల్ (జనం సాక్షి), ఐఎఫ్ డబ్ల్యు జే జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గూడూరు లెనిన్ (ప్రజాజ్యోతి) తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

మొదటిపేజీ తరువాయి..

శంకుస్థాపన చేయనున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరవుతున్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే



కార్యక్రమంలో ప్రధానమంత్రి న ే ం ం ( ద ్ ఎ ా ా దీ పాలుపంచుకోనున్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ కేంద్రంగా ప్రధాని మోదీ నేతృత్వం వహించనున్నారు. 21వ తేదీన ఉదయం 6.30గంటలకు యోగా అనంతరం మోదీ ప్రసంగించనున్నారు. విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించే యోగా కార్యక్రమానికి సామాన్య ప్రజలతో కలిసి మోదీ పాల్గొంటారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది హాజరవుతారని ప్రధాని కార్యాలయం తెలిపింది.

## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా?

మొదటిపేజీ తరువాయి..

మొదలయ్యిందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అయితే, మొదట పిల్లర్లు రిపేర్ చేసి నీళ్లు ఇచ్చే పని పెట్టుకోండని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.
ప్రాజెక్టులు కట్టడం తప్పు కాదు, వాటి పేరుతో అక్రమాలు చేయడం తప్పు అన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రతి నిర్ణయం కేబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తాను అని చెప్పుకొచ్చారు. మీ డిపార్ట్‌మెంటో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా.. కేబినెట్ లో పెట్టండి అని కేసీఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే నేను దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి.. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ ఎంపీ ఈటల చెప్పారు. ఇక, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిందని ఈటల రాజేందర్ తెలిపారు. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది, ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు.. జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత- చేవెళ్ల ఐదేళ్లలో పూర్తి చేసే ప్రాజెక్టేనా కదా?.. ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కమిషన్ త్వరగా పూర్తి చేయాలి అవినీతి నిగ్గు తేల్చాలి.. బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది.. బీజేపీ ప్రాజెక్ట్స్ కట్టడానికి వ్యతిరేకం కాదు.. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్లు లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని ఎంపీ ఈటల పేర్కొన్నారు.

## బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా?

మొదటిపేజీ తరువాయి..

చూశారు. గత కొంతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బొడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు. ◌÷ళివంత్ రెడ్డి లాగా నేను విజ్ఞతను పోగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతుతనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టింద్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967